IYYALATELANGANA

# ఇయ్యాల తెలంగాణ

మన భాష – మన యాస

iyyalatelangana.com facebook.com/iyyalatelangana twitter.com/iyyalatelangana printerest./iyyalatelangana

హైదరాబాద్ | గురువారం, 03-04-2025 | సంపుటి :10 | సంచిక :30 | పేజీలు 8 | వెల. రూ॥ 4 /-


## ఢిల్లీలో బిసి సంఘాల ధర్నా... పాల్గొన్న రేవంత్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు నియమించామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇల్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు.బీసీలకు 42% రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు.'మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం. మీ (మోదీ) రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడింది. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్టు 'అయిననూ హస్తిన పోయి రావలె'.. అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారు. మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు. నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు. ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మీరెప్పుడూ ఢిల్లీలో ఉండరు. గల్లీలోకి రావాల్సిందే. చిన్న సాయం చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు. ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు. మా తెలంగాణలో తీర్మానం చేసిన ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నాను' అని రేవంత్ అన్నారు. రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకించినా సరే అనేక బిల్లులు తెచ్చి చట్టాలు చేశారన్నారు. ట్రిపుల్ తలాఖ్ తెచ్చారని.. ఆర్టికల్ 370 రద్దు చేశారని... వ్యవసాయంపై నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. మరి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఏం సమస్య వచ్చిందని ప్రశ్నించారు. బీసీల కోసం ప్రాణాలు ఇస్తామని బండి సంజయ్ అంటారని.. 'మాకు మీ ప్రాణాలు వద్దు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి చాలు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దు తెలిపారు.

### మాపై ఆధిపత్యం వద్దు.. గల్లీలోకి రావాల్సిందే.. ప్రధానిపై రేవంత్ కామెంట్స్



## వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టిన వేళ..

### కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 02: కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు.అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ్ గోగోయ్ మాట్లాడుతూ.. ఈ బిల్లుపై తప్పు దొవ పట్టించే ప్రయత్నాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాకుండా.. ఈ బిల్లు సవరణలు సమర్పించడానికి ఒక ఏడాది ముందు, 2023లో జరిగిన పార్లమెంటరీ కమిటీ నాలుగు సమావేశాలు జరిగాయని.. వాటిలో దేనిలోనూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ బిల్లును ఎందుకు ప్రస్తావించలేదని కేంద్ర ప్రభుత్వాన్ని రంజన్ గొగోయ్ సూటిగా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పై విధంగా స్పందించారు.అలాగే కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లెయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు.ఇక ఈ వక్ఫ్ బోర్డు విషయంతో తాము క్లియర్‌గా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఆ క్రమంలో కేంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్‌లలో ఇద్దరు ముస్లిమేతర వ్యక్తులు ఉండాలని నిర్ణయించామన్నారు. అలాగే ఈ వక్ఫ్ బోర్డులల్లో ముస్లిం మహిళలకు చోటు ఉండడం లేదని తెలిపారు. దీంతో ఈ బోర్డుల్లో ఇద్దరు ముస్లిం మహిళలకు స్థానం కల్పిస్తామన్నారు.మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాదిలో జరగనున్నాయని.. ఆ రాష్ట్రంలో 17 శాతం మైనార్టీల ఓట్లు ఉన్నాయి. అందుకోసమే ఈ బిల్లును తీసుకు వస్తున్నారంటూ ప్రతిపక్షాలు ఆరోపణ చేస్తున్నాయి.


## రెచ్చిపోయిన పాక్ ఆర్మీ.. బుద్ధి చెప్పిన భారత్



పూంచ్: జమ్ము కశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో మరోసారి భారత్, పాకిస్థాన్ ఆర్మీల మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. లైన్ ఆఫ్ కంట్రోల్ (ఎల్‌ఓసి) వద్ద ఏప్రిల్ 1వ తేదీన పాక్ ఆర్మీ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు భారత సైన్యం వెల్లడించింది.. ఎల్‌ఓసి దాటి చొరబాటుకు ప్రయత్నించిందని తెలిపింది. దీంతో అక్కడ ఉన్న మందుపాతర పేలిందని. ఆ తర్వాత కాల్పులకు తెగబడిందని పేర్కొంది. దీన్ని భారత ఆర్మీ సమర్ధవంతంగా తిప్పికొట్టిందని.. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉన్నట్లు స్పష్టం చేసింది. ఈ ఘటనలో నాలుగు నుంచి ఐదుగురు చొరబాటు దారులు హతమైనట్లు సమాచారం. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## హెచ్ సి యు భూ వివాదం.. కేంద్ర విద్యాశాఖ మంత్రికి బిఆర్ఎస్ ఫిర్యాదు

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకు సంబంధించిన భూ వివాదం రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. వర్సిటి విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆ భూముల వద్ద భారీగా పోలీసులు మోహరించింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ



వివాదానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.మరోవైపు, విద్యార్థులకు బిఆర్ఎస్ నేతలు అండగా నిలుస్తున్నారు.హెచ్ సియూలో నెలకొన్న భూ వివాదాన్ని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దృష్టికి తీసుకెళ్లారు.బుధవారం ఊఅజ విద్యార్థులు, బీఆర్‌ఎస్వీ విద్యార్థి నాయకులతోపాటు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఐ. ఖీ సురేష్ రెడ్డి, దీవకొండ దామోదర్ రావు, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఢిల్లీ వెళ్లి.. కేంద్ర విద్యాశాఖ మంత్రిని కలిశారు.

## మరో 15 రోజుల్లో ఎస్ ఎల్ బి సీ సహాయక చర్యలు



హైదరాబాద్ . శ్రీశైలం. ఏప్రిల్ 2. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ( ఎస్ .ఎల్. బి. సి) టన్నెల్‌లో జరిగిన ప్రమాదానికి సంబంధించి మరో 10 -15 రోజులలో సహాయక చర్యలు పూర్తవుతాయని, నల్గొండ - ఖమ్మం జిల్లాలను సస్యశ్యామలం చేసే కృష్ణానదీ జలాలు మరో రెండున్నర సంవత్సరాలలో అందుబాటులోకి రానున్నాయని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు, ఎస్ .ఎల్. బి. సి టన్నెల్ ప్రమాదస్థలాన్ని పరిశీలించిన

### పూర్తిపగలు రాత్రి తేడాలేకుండా సహాయక చర్యలు
### మృతుల కుటుంబాలకు త్వరలో నష్టపరిహారం
### రెండున్నర ఏళ్లలో ఈ కాలువ ద్వారా రైతులకు సాగునీరు
### రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

అనంతరం శ్రీశైలంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు టన్నెల్‌లో సహాయక చర్యలు వేగంగా సాగుతున్నాయని , మరో 105 -110 మీటర్ల మేర త్రవ్వకాలు పూర్తయితే సమస్య ఓ కొలిక్కి వస్తుందని తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో 250 మీటర్ల మేర రాయి, బంకమన్ను కారణంగా అడ్డంకి ఏర్పడింది గడచిన 40 రోజులుగా 700-800 మంది వివిధ సంస్థలకు చెందిన నిపుణులు పగలు రాత్రి అధికారుల పర్యవేక్షణలో పనిచేశారు. ప్రస్తుతం 550-560 మంది అత్యాధునిక పరికరాలతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. టన్నెల్ లో భారీ డ్రిల్లింగ్ యంత్రానికి ఇనుము, ఇతర వస్తువులు అతుక్కుపోవడం వలన అక్కడ బురద తొలగింపు కష్టసాధ్యంగా, ప్రమాదకరంగా మారింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన సహాయక చర్యలు చేపట్టేవారికి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశాం. కలెక్టర్, ప్రత్యేక పర్యవేక్షణాధికారి శివశంకర్ లోతేటి, విపత్తు నిర్వహణాధికారి, ఎస్పీ తదితరులు అన్ని వేళలా అందుబాటులో ఉండేలా సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారఈ సంఘటనలో ఇంతవరకు ఇరువురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మిగలిన వారి కుటుంబాలకు నష్టపరిహారం అందేలా కలెక్టర్‌కు ఆదేశాలు అందాయి. ఈ ప్రమాదం నేపథ్యంలో టన్నెల తవ్వకం సందర్భంగా భవిష్యత్‌లో ఎటువంటి నష్టాలు వాటిల్లకుండా సంపూర్ణ చర్యలు చేపడతాం. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఆలోచనలతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ ద్వారా ఈ ఇందిరమ్మ ప్రభుత్వ హాయాంలోనే సాగునీటిని అందిస్తాం ఫిబ్రవరి 22వ తేదీన ఎస్ఎల్బీసీ సొరంగ ప్రమాదం జరిగింది. ఎనిమిది మంది కార్మికులు ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు. సొరంగంలో కూలిన రాళ్ళు, టీబీఎం విడిభాగాలను వెల్డింగ్ చేసి బయటకు తీస్తున్నారు, ఎప్పటికప్పుడు అక్కడ పేరుకున్న మట్టి, రాళ్ల దిబ్బలు, పూడిక, ఊట నీటిని బయటకు తొలిగిస్తున్నారు. ఇన్లెట్ వైపు నుంచి సొరంగంలో 14 కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగినందున గాలి, వెలుతురు తక్కువగా ఉండటంతో సహాయక చర్యలు చేపట్టడం సంక్లిష్టంగా సాగుతోంది. ఏదిఏమైనా ఈ సంఘటనలో ప్రాణ నష్టం జరగడం దురదృష్టకరమని మంత్రి పొంగులేటి విచారం వ్యక్తం చేశారు. ఇలా ఉండగా పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి సతీ సమేతంగా శ్రీశైలం భ్రమరాంభిక మల్లిఖార్జున స్వామి వారి దర్శనం చేసుకున్నారు.

## హెచ్‌సీయూలో తీవ్ర ఉద్రిక్తత..

### ప్రొఫెసర్లు, విద్యార్థులపై లాఠీఛార్జ్..

హైదరాబాద్ : రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగిస్తూనే ఉన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టారు. క్యాంపస్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం ఉదయం హెచ్‌సీయూ క్యాంపస్‌లో ప్రొఫెసర్లు, విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు.

## ఓట్లతో వ్యాపారం మానుకోవాలి.. విపక్షాలకు రవిశంకర్ ప్రసాద్ చురకలు

న్యూఢిల్లీ: వెనుకబడిన ముస్లిం మహిళలు, ముస్లిం కమ్యూనిటీ స్థితిగతులను మెరుగుపరచాలనే ఉద్దేశంతోనే వక్ఫ్ సవరణ బిల్లు ను తెచ్చామని, వక్ఫ్ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకమంటూ విపక్షాల చేస్తున్న వాదనలో అర్థం లేదని బీజేపీ సీనియర్ నేత, ఎంపీ రవిశంకర్ ప్రసాద్ అన్నారు. కేవలం రాజకీయ అనివార్యతల కారణంగానే విపక్షాలు వక్ఫ్ బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తున్నట్టు కనిపిస్తోందన్నారు. బిల్లుపై చర్చలో రవిశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ, బిల్లుకు కాంగ్రెస్ సారథ్యంలోని విపక్షం పదపదే అభ్యంతరాలు చెబుతుండటం తనకు ఆశ్చర్యం కలిగిస్తోంది.

IYYALATELANGANA
ఇయ్యాల తెలంగాణ
మన భాష – మన యాస

# సంపాదకీయం

## మోడీ రిటైర్మెంట్ చర్చ-రచ్చ

ప్రధాని మోడీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయ సందర్శన దేశ రాజకీయాల్లో చర్చనీయాశంగా మారింది. బీజేపీ రాజ్యాంగం ప్రకారం 2025 సెప్టెంబర్లో మోడీ ప్రధాని పదవి నుంచి దిగిపోవచ్చని.. ఈ విషయం చెప్పేందుకు ఆయన ఆర్ఎస్ఎస్ పెద్దలను కలిశారని శివసేన ఎంపీ సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ సర్కిల్స్?లో కొత్త చర్చకు తెరలేపాయి. అంతేకాకుండా ఆర్ఎస్ఎస్ మోడీ వారసుడిని ఎంపిక చేసే పనిలో నిమగ్నమైందన్న రౌత్ కామెంట్స్? బీజేపీ వర్గా?ల్లోనూ హాట్ టాపిక్?గా మారాయి. నిజంగానే మోడీ ప్రత్యమ్నాయానికి ఆర్ఎస్ఎస్ కసరత్తు మొదలుపెట్టింది..? అదే నిజం అయితే ఎవరికీ అవకాశం దక్కుతుంది..? అన్న చర్చలు ఊపందుకున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ రిటైర్ అవుతున్నారని ఉద్ధవ్ బాల్ థాకరే నేతృత్వంలోని శివసేన పార్టీ నేత సంజయ్ రౌత్ అన్నారు. "మోదీ సెప్టెంబర్ నెలలో రిటైర్ అవుతున్నారు. అందుకే ఆయన ఈ 10-11 ఏళ్లలో ఎన్నడూ లేనిది కొత్తగా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. అక్కడే తన రిటైర్మెంట్ ప్లానింగ్ కోసం అప్లికేషన్ పెట్టుకున్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను కలిసి టాటా బైబై చెప్పడానికే మోదీ అక్కడికి వెళ్లారు" అని సంజయ్ అభిప్రాయపడ్డారు. అంతేకాదు... దేశ నాయకత్వంలో, బీజేపి నాయకత్వంలోనూ ఆర్ఎస్ఎస్ కూడా మార్పును కోరుకుంటోంది అని మరో బాంబు పేల్చారు ప్రధానిగా మోదీ సమయం అయిపోయిందని సంజయ్ రౌత్ అన్నారు. ఆర్ఎస్ఎస్ కూడా కేంద్రంలో, బీజేపిలో నాయకత్వ మార్పును కోరుకోవడమే అందుకు కారణంగా ఆయన చెప్పారు. మోదీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం పర్యటన గురించి సోమవారం ముంబైలో మీడియాతో మాట్లాడుతూ సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేశారు. అప్పుడు వాజ్‌పేయ్... ఇప్పుడు మోదీ ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం నాగపూర్ పర్యటనకు వచ్చారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు కేశవ్ బలిరాం హెగ్డెవార్ జ్ఞాపకార్థం నిర్మించిన హెగ్డెవార్ స్మృతి మందిర్‌కు వెళ్లి ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి ఆ సంస్థ అధినేత మోహన్ భగవత్‌ను కలిసి కాసేపు ముచ్చటించారు. ఇలా ప్రధాని స్థాయిలో ఉన్న వారు ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో అప్పటి ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి కూడా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఇక్కడికి వచ్చారు. ఇప్పుడు మోదీ కూడా రావడాన్ని ఆయన రిటైర్మెంట్ ప్లాన్స్‌కు ముడిపెడుతూ సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేశారు. సంజయ్ రౌత్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రధాని మోదీతో పాటు బీజేపి అధినాయకత్వం ఎలా స్పందిస్తుందనేదే ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఆర్ఎస్ఎస్, బీజేపి స్నేహం ఆర్ఎస్ఎస్ బీజేపీకి అనుబంద సంస్థగా పనిచేస్తోన్న సంగతి తెలిసిందే. బీజేపిలో పెద్ద పెద్ద నాయకులుగా ఎదిగిన వారిలో చాలామంది నాయకులు ఒకప్పుడు ఆర్ఎస్ఎస్‌లో చేరి అక్కడ అంచెలంచెలుగా ఎదిగిన వారే. ముఖ్యంగా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి గెలుపులో ఆర్ఎస్ఎస్ పాత్ర ఎంతో కీలక పాత్ర పోషించిందని బీజేపి నాయకులే అంగీకరించారు. అంతేకాదు... బీజేపి నాయకత్వంపై ఆర్ఎస్ఎస్ ప్రభావం ఉంటుంది అనే విమర్శలు కూడా ఉన్నాయి. తాజాగా సంజయ్ రౌత్ వ్యాఖ్యలు కూడా అందులోంచి వచ్చినవే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మోడీ తర్వాత ప్రధాని రేసులో యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ ముందు వరుసలో ఉన్నట్లు కమలం పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో ప్రధాని పదవి.. తన రాజకీయ భవిస్యత్?పై సీఎం యోగి ఆదిత్య నాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు పార్టీ హై కమాండ్ నుంచి అనుకూల సంకేతాలు ఉన్నాయా అని మిడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. రాజకీయాలు నాకు పూర్తి కాల ఉద్యోగం కాదని.. నేను ఒక యోగినని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం నేను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని. పార్టీ హైకమాండ్ నన్ను ఉత్తరప్రదేశ్ ప్రజల కోసం ఇక్కడ ఉంచింది. రాజకీయాలు నాకు పూర్తి ఉద్యోగం కాదు. ప్రస్తుతం నేను ఇక్కడ పనిచేస్తున్నా. దీనికి కూడా ఒక కాలపరిమితి ఉంటుంది. కానీ వాస్తవానికి నేను ఒక యోగిని" అని పేర్కొన్నారు. అలాగే బీజేపీ హై కమాండ్?తో తనకు విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపైన యోగి క్లారిటీ ఇచ్చారు. బీజేపీ పెద్దలతో తనకు ఎలాంటి విభేదాలు లేవని.. అదంతా ఫేక్ ప్రచారమని కొట్టిపారేశారు. పార్టీ అధిష్టానమే నాకు సీఎం పదవి ఇచ్చింది. అలాంటప్పుడు కేంద్ర నాయకులతో నాకు విభేదాలు ఉంటే నేను ఇక్కడ సీఎం పదవిలో ఎలా ఉంటానని ప్రశ్నించారు. ప్రధాని మోడీ పీఎం హోదాలో తొలిసారి 2025, మార్చి 30న మహారాష్ట్ర నాగ్?పూర్?లోని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్‌కు ఆయన నివాళు లర్పించారు. ఆర్ఎస్ఎస్ భారతదేశ సాంస్కృతిక, సైద్ధాంతిక వారసత్వాన్ని సూచించే మహా వృక్షమని అభివర్ణించారు. అలాగే.. నాగ్?పూర్?లో దివంగత ఖీూా చీఫ్ మాధవరావు సదాశివరావు గోల్వాల్కర్ అలియాస్ గురూజీ జ్ఞాపకార్థం స్థాపించిన మాధవ్ నేత్రాలయ ప్రీమియం సెంటర్?కు ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు.

# నల్గొండలో రేషన్ రాజకీయం!

**కోమటిరెడ్డి వర్సెస్ జానా రెడ్డి వర్గం**
**ఎంపీ రఘువీర్ ను అవమానించారని ప్రోటోకాల్ రగడ**
**జానారెడ్డి ఎంట్రీతో రసవత్తర పోరు**
**జిల్లా రాజకీయాల్లో కొత్త సమీకరణాలు**

నల్గోండ నల్గొండ జిల్లాలో ప్రారంభమైన రేషన్ పంపిణీ కార్యక్రమం రాజకీయ రగడకు దారితీసింది. తాజాగా నల్గొండ జిల్లా కనగల్ మండలం,జి యడవెల్లి గ్రామం లో సన్న బియ్యం పంపిణీ ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. అయితే ఈ కార్యక్రమంలో ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డిని అవమానించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్టేజి పై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లో అయన ఫోటో ప్రచురితం చేయకుండా అవమానాపరిచారని, ప్రోటోకాల్ పాటించకుండా అధికారులు వ్యవహరించారని ఎంపి అనుచరులు మండిపడుతున్నారు. ఈ వ్యవహారం నల్గొండ జిల్లా రాజకీయాల్లో కొత్త చిచ్చు రేపింది. ప్రస్తుతం ఈ వ్యవహారం నల్గొండ జిల్లా రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జానారెడ్డి వర్సెస్ కోమటిరెడ్డి రాజకీయ సమీకరణాలు ఈ వివాదానికి ఆజ్యం పోస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారానికి దారితీశాయి. మంత్రి మాట్లాడుతు గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, ఎల్పిజి కనెక్షన్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. అయితే, ఈ వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు తీవ్రంగా విబేదిస్తున్నాయి..గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను మంత్రి తక్కువ చేసి మాట్లాడుతున్నారని, ఇది సరికాదని వారు ఆరోపిస్తున్నారు. అంతేకాక, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డిని అవమానించడం కూడా రాజకీయంగా బిఆరెస్ నేతలు ఉపయోగించుకుంటున్నారు. ఈ వ్యవహారం జిల్లా రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నల్గొండ జిల్లాలో జానారెడ్డి వర్సెస్ కోమటిరెడ్డి రాజకీయ సమీకరణాలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోస్తున్నాయట. ఇద్దరు సీనియర్ నేతల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుండటంతో, ఈ వివాదం మరింత ముదిరే అవకాశం ఉంది. రానున్న రోజుల్లో నల్గొండ జిల్లా రాజకీయాల్లో మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉంది





సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతి పురస్కరించుకుని ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో తెలంగాణ ప్రదేష్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్రంలో మంత్రి లు పొన్న ప్రభాకర్ గౌడ కొండ సురేక తదితరుల ఆయన కు ఘన లగా ని వాళ్లు అర్పించారు

# పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం

**ఎమ్మెల్యే విజయరమణ రావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి ప్రతినిధి:పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే చింత కుంట విజయరమణ రావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం పట్టణంలోని గ్యాస్ గోదాం వద్ద గల సుభాష్ నగర్ లో ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రాష్ట్రంలోని రేషన్ షాపులలో తెల్ల కార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వానాకాలం వరి పంట కొనుగోలు సమయంలో రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 413 చౌక ధరల దుకాణాల ద్వారా ఇక నుంచి సన్న రకం బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుం దని, దీనికీ అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో 4 లక్షల క్వింటాళ్ల సన్న రకం బియ్యం రేషన్ షాప్ లో వద్ద అందుబాటులో ఉంచామని, పేదలకు అవసరమైన మేర బియ్యం అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో అధిక సంఖ్యలో సన్న రకం ధాన్యం పండటంతో మన జిల్లా అవసరాలు తీరడంతో పాటు ఆసిఫాబాద్ జిల్లాకు కూడా ఎగుమతి చేశామని కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఎక్కడ క్వాంటిటీ లో తేడా రాకుండా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులు, రేషన్ డీలర్లను ఆదేశించారు. ప్రజల కూడా ప్రభుత్వ అందిస్తున్న సందర్భంగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన ముఖ్య మంత్రి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొని ఉగాది పండుగ నుంచి పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నారని అన్నారు. పెద్దప ల్లి నియోజకవర్గంలో 55 రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా కార్యక్రమం జరుగు తుందని, అవసరమైన పరిస్థితులు ఉంటే అదనపు షాపులు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో ప్రజలకు రేషన్ ద్వారా దొడ్డు బియ్యం మాత్రమే సరఫరా చేశారని, దీని వల్ల చాలా వరకు రీసైక్లింగ్ జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే సంవత్సరానికి 2 వేల 700 కోట్లు భరిస్తూ పేదల కోసం సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతు లకు 2 లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. నియోజకవర్గంలో 59 కోట్ల 62 లక్షల రూపాయల ను రైతు ఖాతాలలో బోనస్ క్రింద జమ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య, జిల్లా పౌర సరఫరా ల అధికారి రాజేందర్, డి.యం. శ్రీకాంత్ , సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





ఈ నెల 15వ తేదీ నుంచి తెలంగాణ స్పోర్ట్స్ అధారిటీ ఆధ్వర్యంలోని జరగనున్న వేసవి శిక్షణ శిబిరాల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కోచ్ లకు సూచిస్తున్నస్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు సుజాత రవీందర్ చంద్రారెడ్డి కళ్యాణి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ కోచ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దొంతి వినోద్ కుమార్ గౌడ్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీలోని తెలంగాణ భవన్ లోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు



హైదరాబాద్‌ఈ కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇతర ముఖ్య నేతలు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.సర్దార్ సర్వాయి పాపన్న ఆనాడే తిరుగుబాటు చేసి గోల్కొండ ఖిలాను జయించి సామాజిక న్యాయానికి నాయకత్వం వహించాడు. మన అందరం ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ మన చేసిన చట్టాన్ని పార్లమెంట్ లో సాధించుకోవాలని ఇక్కడికి రావడం జరిగింది. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ కి నివాళులు అర్పించుకొని స్ఫూర్తిని పొందాలి. తెలంగాణ ప్రజల ఆకాంక్ష రాహుల్ గాంధీ గారి దిక్సూచి దేశానికి మార్గదర్శకత్వం కాబట్టి సర్వాయి పాపన్న స్ఫూర్తితో మనమంతా ముందుకు పోవాలి. సర్వాయి పాపన్న తన సైన్యం లో అన్ని వర్గాలను వెంట ఉంచుకొని ముందుకు వెళ్ళారు. బీసీ అనే నినాదంతో తమిళనాడు పోరాట స్ఫూర్తితో 9 షెడ్యూల్ లో చేర్చేలా పోరాడాలి.

# సేవా కార్యక్రమాల్లో షేక్ సత్తార్ సాహెబ్.

**ప్రార్థించే పెదవుల కన్నా పంచే చేతులు మిన్న**
**అదే మాదవ సేవే దైవ సేవ**





హైదరాబాద: (ఇయ్యాల తెలంగాణ) మా కేర్ అండ్ కన్సర్న్ సేవా సంస్థ కార్యక్రమాల్లో భాగంగా రంజాన్ మరియు సత్తార్ సాహేబ్ మనవరాలి పుట్టిన రోజు సందర్భంగా దాదాపు వంద మందికి అన్న దానం చేయడం జరిగింది. అదే విధంగా బోరబండ లోని బీబీ ఫాతిమా నగర్ లోని అనాథ మదర్సా లోని నిరుపేద అనాథ బాలురకు భిర్యాని పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా మా కేర్ అండ్ కన్సర్న్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ సత్తార్ సాహేబ్ మీడియా తో మాట్లాడుతూ, సామాజిక సేవలే కాకుండా అనాథ లకు ఆయా సందర్భాల్లో అన్నధానాలు, దుస్తుల పంపిణి చేస్తూ జీవితంలో తృప్తి పొందు తన్నామన్నారు. బతికి ఉన్నంత కాలం భగవంతుడు కల్పించిన అవకాశాన్ని ఈ విధంగా సేవల్లో ఉంటామని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జరీనా షాహిన్, అక్బర్ బాబు, సబీయా షాహీన్, షరీఫ్ మరియు మనవరాలు షాషా తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పదవి రేసులోకి జానారెడ్డి ?

హైదరాబాద్‌మంత్రి పదవుల రేసులోకి జానారెడ్డి వచ్చారు అయితే ఆయన కోసం కాదు రంగారెడ్డి జిల్లా కోసం ఆయన లేఖ రాశారు. మంత్రి వర్గంలో రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ ఆయన లేఖ రాశారు. నల్లగొండ జిల్లాకు చెందిన జానారెడ్డి రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం కావాలని, హైకమాండ్ కు సిఫారసు చేయడం వెనుక అంతు బట్టని రాజకీయం ఉందని అనుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఎమ్మెల్యే మాత్రమే ఉన్నారు. ఇబ్రహీంపట్నం నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి మాత్రమే గెలిచారు. ఆయన మంత్రి పదవి కోసం సీరియస్ గా ప్రయత్నిస్తున్నారు. కానీ రెడ్డి సామాజికవర్గంలో ఎక్కువ మంది ఆశావహులు ఉండటంతో ఆయన పేరు పరిశీలనలోకి రావడం లేదు. జానారెడ్డి ఇప్పుడు పవర్ ఫుల్ గా కనిపిస్తూండటంతో ఆయనను మల్ రెడ్డి సంప్రదించినట్లుగా తెలుస్తోంది. ఆయన కోసం జానారెడ్డి లేఖ సాయం చేశారని భావిస్తున్నారు. అదే సమయంలో మంత్రి పదవి కోసం గట్టిగా ప్రయత్నిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అవకాశాలను కూడా దెబ్బకొట్టినట్లుగా ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. జానారెడ్డి మాటలు అర్థం కానట్లుగానే ఆయన రాజకీయం కూడా అర్థం కాదు. కానీ ఆ రాజకీయానికి లోతెక్కువ అందుకే ఆయన తన ఇద్దరు కుమారులను ఎంపీ ఎమ్మెల్యేలను చేశారు తాను కూడా చక్రం తిప్పుతున్నారు.



ఇయ్యాల తెలంగాణ



# సుహాసినికే టీడీపీ పగ్గాలు



హైదరాబాద్, ఏప్రిల్ 2 తెలుగుదేశం పార్టీని మరో 50 ఏళ్ల పాటు ముందుకు తీసుకెళ్లాలి అన్నది చంద్రబాబుప్లాన్. తన వయసు రీత్యా ఆయన భవిష్యత్తు ప్రణాళిక వేస్తున్నారు. నారా లోకేష్ ను ప్రమోట్ చేస్తూనే.. నందమూరి కుటుంబాన్ని కొలుపుకేల్లాలని భావిస్తున్నారు. తద్వారా తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును తీర్చిదిద్దే పనిలో పడ్డారు చంద్రబాబు ఏపీ రాజకీయాల్లో నందమూరి కుటుంబానికి ప్రత్యేక స్థానం. అటు వెండితెరను సైతం ఏలింది ఆ కుటుంబం. అయితే ఇప్పుడు నందమూరి కుటుంబం నుంచి సరైన రాజకీయ ప్రాతినిధ్యం లేదు. అదే ఆ కుటుంబ అభిమానులకు లోటు. తెలుగుదేశం పార్టీలో నందమూరి కుటుంబం ప్రాతినిధ్యం పెరగాలన్నది వారి నుంచి వస్తున్న డిమాండ్. అయితే దీనిని పరిగణలోకి తీసుకున్నారట చంద్రబాబు. అందుకే నందమూరి కుటుంబానికి కీలక బాధ్యతలు అప్పగించేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. మరోవైపు నందమూరి కుటుంబంలో ఉన్న విభేదాలు ఒక్కొక్కటి సమసి పోతుండగా.. తామంతా ఒక్కటేనని చెప్పేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మొన్నటికి మొన్న నారా లోకేష్ జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీ తో హల్చల్ చేశారు. అది మరవక ముందే నందమూరి కళ్యాణ్ రామ్ టిడిపి జెండా చేత పట్టుకొని సందడి చేశారు. తద్వారా విభేదాలు అన్నవి ఊహాగానాలే తప్ప.. నిజం కాదని తేల్చి చెప్పే ప్రయత్నం చేశారు.గత కొద్దిరోజులుగా నందమూరి యువ హీరోలు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ లు తెలుగుదేశం పార్టీకి దూరంగా ఉన్నారు. అదే సమయంలో నందమూరి బాలకృష్ణ సైతం వారిని పట్టించుకున్న దాఖలాలు లేవు. వారి ప్రస్తావన కూడా తేవడానికి ఆయన ఇష్టపడడం లేదు. విభేదాలు తారాస్థాయికి చేరిపోయాయి అన్నది పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే బాలకృష్ణకు పద్మ అవార్డు లభించింది. బాల బాబాయ్ అంటూ జూనియర్ ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. కళ్యాణ్ రామ్ అయితే తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీని మరో 50 ఏళ్ల పాటు ముందుకు తీసుకెళ్లాలి అన్నది చంద్రబాబు ప్లాన్. తన వయసు రీత్యా ఆయన భవిష్యత్తు ప్రణాళిక వేస్తున్నారు. నారా లోకేష్ ను ప్రమోట్ చేస్తూనే.. నందమూరి కుటుంబాన్ని కొలుపుకేల్లాలని భావిస్తున్నారు. తద్వారా తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును తీర్చిదిద్దే పనిలో పడ్డారు చంద్రబాబు. ప్రస్తుతం సినిమాల్లో బిజీగా ఉన్నారు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్. వారిని ఇబ్బంది కలిగించకుండా నందమూరి కుటుంబాన్ని ఉపయోగించుకోవాలన్నదే చంద్రబాబు వ్యూహంగా తెలుస్తోంది.తెలంగాణలో టిడిపిని బలోపేతం చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. 2023 ఎన్నికలకు ముందు తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా కాసాని జ్ఞానేశ్వర్ ఉండేవారు. అయితే ఆ ఎన్నికల్లో టిడిపి పోటీ చేయకపోవడాన్ని నిరసిస్తూ ఆయన పార్టీ నుంచి బయటికి వెళ్లిపోయారు. అప్పటినుంచి తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు పదవి ఖాళీగా ఉంది. ఆ పదవిని నందమూరి కుటుంబానికి ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నందమూరి హరికృష్ణ కుమార్తె సుహాసిని కి బాధ్యతలు అప్పగించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఆమె 2018 ఎన్నికల్లో టిడిపి తరపున కూకట్పల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. పార్టీలో చాలా యాక్టివ్ గా ఉంటూ వచ్చారు. అందుకే ఆమెకు బాధ్యతలు అప్పగించడం ద్వారా నందమూరి కుటుంబాన్ని కలుపుతున్నట్లు సంకేతాలు ఇవ్వనున్నారట చంద్రబాబు. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## 38 సొరంగాలు.. 927 వంతెనలు దాటుకుంటూ.. వందే భారత్ ట్రైన్



శ్రీనగర్, ఏప్రిల్ 2, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏప్రిల్ 19న కాత్రా నుండి కాశ్మీర్‌కు మొదటి వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభించనున్నారు. దీనితో 272 కి.మీ. పొడవైన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ప్రాజెక్ట్ పూర్తవుతుంది. జమ్మూ రైల్వే స్టేషన్‌లో మరమ్మత్తు, పునరుద్ధరణ పనులు జరుగుతున్నందున జమ్మూ-కాత్రా-శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ మొదట కాత్రా నుండి నడుస్తుంది. రైలు లింక్ ప్రాజెక్ట్ గత నెలలో పూర్తయిందని అధికారులు తెలిపారు. జనవరిలో కాత్రా- కాశ్మీర్ మధ్య రైలు సేవను రైల్వే భద్రతా కమిషనర్ ఆమోదించారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ జమ్మూ అండ్ శ్రీనగర్ మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుందని, ఈ ప్రాంతానికి ఆధునిక, సమర్థవంతమైన రైలు సేవలను అందిస్తుందని అధికారులు చెబుతున్నారు.దీని గురించి కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏప్రిల్ 19న ఉధంపూర్ చేరుకుంటారు. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనను ఆయన సందర్శించి ప్రారంభిస్తారు. దీని తర్వాత ఆయన కాట్రా నుండి వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభిస్తారని అన్నారు. దీనితో కాశ్మీర్‌కు ప్రత్యక్ష రైలు కనెక్టివిటీ కోసం చాలా కాలంగా ఉన్న డిమాండ్ నెరవేరుతుంది. ప్రస్తుతం లోయలోని సంగల్దాన్, బారాముల్లా మధ్య, అలాగే కాట్రా నుండి దేశవ్యాప్తంగా ఉన్న గమ్యస్థానాలకు మాత్రమే రైలు సేవలు నడుస్తున్నాయని తెలిపారు.కాశ్మీర్‌ను రైలు ద్వారా అనుసంధానించే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు 1997లో ప్రారంభమైందని అధికారులు తెలిపారు. కానీ భౌగోళిక, భౌగోళిక, వాతావరణ సంబంధిత సవాళ్ల కారణంగా దీని పూర్తి ఆలస్యం అయింది. ఈ ప్రాజెక్టులో మొత్తం 119 కి.మీల పొడువునా 38 సొరంగాలు ఉండగా, వీటిలో 12.75 కి.మీల మేర నిర్మించిన టీ-49 సొరంగం అత్యంత పొడవైనది. అలాగే, ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో 927 వంతెనలు సైతం ఉన్నాయి. వీటిలో చీనాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రైల్వే వంతెన కూడా ఉంది. దీని ఎత్తు 359 మీటర్లు కాగా, పారిస్‌లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 35 మీటర్లు ఎక్కువ.

## గురువు చంద్రబాబు బాటలో.. శిష్యుడు రేవంత్‌రెడ్డి : జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 2 కేసీఆర్ హరితహారం చేస్తే.. కాంగ్రెస్ హరిత సంహారం చేస్తోందని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హెచ్‌సీయూ వ్యవహారంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరిపై ఆయన నిప్పులు చెరిగారు. సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న జంతువులు చిత్రహింసలకు గురవుతున్నాయని.. తమ బాధ్యత కాకపోయినా విద్యార్థులు పోరాటం చేస్తున్నారన్నారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే అధికారులతో మాట్లాడి.. పోలీసులను అడ్డుకోవచ్చన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి నాటకం ఆడుతున్నాయని.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు చిత్తశుద్ధి ఉంటే సెంట్రల్ యూనివర్సిటీలోకి రాకుండా పోలీసులను అడ్డుకోవచ్చన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ అధికారిగా వీసీ ఉంటారని.. డ్రోన్ కేమెరాలతో జేసీబీ వీడియోలు తీస్తే ఐదుగురు విద్యార్థులను అరెస్టు చేశారన్నారు.బీజేపీ సహాయంతోనే రేవంత్ రెడ్డి 400 ఎకరాల భూమిని తీసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములపై రాష్ట్ర ప్రభుత్వానికి హక్కు ఉంటుందని, పార్కులను, అడవులను ప్రభుత్వం అమ్ముతుందా ? అని ప్రశ్నించారు. సెంట్రల్ యూనివర్సిటీపై రేవంత్ రెడ్డికి హక్కు లేదని.. సెంట్రల్ యూనివర్సిటీలో ఎన్ని ఎకరాలు ఉన్నాయో ఇప్పటి వరకు తెలియదన్నారు. ఫోర్త్ సిటీలో, ఫ్యూచర్ సిటీలో భూమి ఇచ్చుకోవచ్చు కదా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గురువు లాగా అద్భుతమైన ఫోర్త్ సిటీ కడతామని రేవంత్ రెడ్డి అంటున్నారని.. 400 ఎకరాలు ప్రభుత్వానిది అయితే దొంగల్లాగా అర్ధరాత్రి ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. 400 ఎకరాల భూముల్లో ప్రభుత్వ పెద్దల చీకటి కోణం ఉందని.. 400 ఎకరాల భూమిపై చీకటి ఒప్పందం ప్రభుత్వం చేసుకుందని ధ్వజమెత్తారు. ఐటీ పార్కులు ఫోర్త్ సిటీలో ఎందుకు కట్టకూడదు..? చాలా ఐటీ పార్కుల్లో స్థలం ఉందని.. గురువు రియల్ ఎస్టేట్ దందా కోసం భూమిని ప్రైవేటు వాళ్లకు కట్టబెట్టారో ఇప్పుడు శిష్యుడు అదే బాటలో నడుస్తున్నారన్నారు. సెంట్రల్ యూనివర్సిటీలో మూడు



చెరువులు ఉన్నాయని.. హైడ్రా, రంగనాథ్ ఎక్కడికి వెళ్లారో తెలియడం లేదన్నారు. సేవ్ హెచ్‌సీయూ అనే స్లోగన్‌కు ఐదులక్షల మంది మద్దతు తెలిపారని.. ఐదు లక్షల మంది పేయిడ్ బ్యాచేనా? అంటూ ధ్వజమెత్తారు.బీఆర్ఎస్, కేటీఆర్‌పై విషం కక్కడం ఎందుకు?? ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ మద్దతు కోరడం విద్యార్థులు చేసిన తప్పా..? అంటూ నిలదీశారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పోరాటం రాహుల్ గాంధీకి తెలియడం లేదా..? చెల్లింపుల కోసమే రాహుల్ గాంధీ మాట్లాడటం లేదా..? హెచ్‌సీయూలో జరుగుతున్న మారణకాండను ప్రభుత్వం ఆపాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో తాము కోర్టుల్లో ఫైట్ చేయకుండా తీర్పు వచ్చిందా ? అంటూ ప్రశ్నించారు. కోర్టు తీర్పు వచ్చిన తర్వాత ప్రభుత్వం ఏం చేస్తోందని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న గొప్ప పని ఏంటి..? అని నిలదీశారు. రైతుబంధు పేరు చెప్పి తెచ్చిన రూ.10వేలకోట్ల డబ్బులను కమీషన్లకు వాడుకుంటున్నారని.. మాట్లాడిన వాళ్లంతా గుంట నక్కలేనా..? గుంట నక్కలు అయితే జంతువులు కాదా..? తెలంగాణలో మీ లాంటి గుంట నక్కలు ఉన్నాయన్నారు.

# క్లైమాక్స్‌కు విస్తరణ ఎపిసోడ్

హైదరాబాద్, ఏప్రిల్ 2 తెలంగాణ క్యాబినెట్ విస్తరణ ఎపిసోడ్ ఎట్టకేలకు క్లైమాక్స్‌కు చేరుకుంది. ఏప్రిల్ 3న క్యాబినెట్ విస్తరణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి గట్టి పట్టుదలతో కనిపిస్తున్నారు. అయితే క్యాబినెట్ విస్తరణ వేళ మంత్రుల పోర్టుఫోలియోల్లో కూడా మార్పులు తప్పవంటూ ఒక చర్చ పొలిటికల్ సర్కిళ్ల చక్కర్లుకొడుతోంది. కొందరు మంత్రులు సైతం తమ శాఖలను మార్చాలంటూ రిక్వెస్ట్ చేస్తున్నారట. మరోవైపు మంత్రుల పనితీరు ఆధారంగా మార్పులు తథ్యమని బలమైన టాక్ గాంధీభవన్‌లో వినిపిస్తోంది. ఐతే ఎవరెవరి శాఖలు మారుతాయనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది.తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. సామాజిక సమీకరణలంటూ నేతలు ట్విస్ట్ ఇస్తే.. పోర్టుఫోలియోలో ఛేంజెస్ అంటూ హైకమాండ్ రివర్స్ షాక్ ఇస్తోంది. మంత్రివర్గ విస్తరణతో పాటు పనితీరు ఆధారంగా మంత్రుల పోర్ట్ ఫోలియోలు కూడా మారుస్తామంటూ అధిష్టానం లీకులు ఇస్తోందనేది గాంధీభవన్‌లో వినిపిస్తోన్న గాసిప్.చాలాకాలంగా పెండింగ్ పడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ ఎట్టకేలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసింది. సామాజిక సమీకరణాల ఆధారంగా ఎవరెవరికి ఛాన్స్ ఇవ్వాలనే దానిపై కన్‌క్లూజన్‌కు వచ్చేసింది. ఏప్రిల్ 3న క్యాబినెట్ విస్తరణ ఉంటుందని ఇప్పటికే రాజ్‌భవన్‌కు ప్రభుత్వవర్గాలు సమాచారమిచ్చాయట. ఇదిలా ఉంటే మంత్రివర్గ విస్తరణతో పాటు పనితీరు ఆధారంగా మంత్రుల పోర్ట్‌ఫోలియోలు కూడా మారుస్తారనే ప్రచారం మొదలైంది.. ప్రస్తుతం ఉన్న శాఖలతో పాటు సీఎం దగ్గరున్న శాఖలను కేటాయించే విషయంపై కూడా అధిష్టానం దగ్గర చర్చ జరిగిందట.మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఖాళీగా ఉన్న ఆరు బెర్తుల్లో నాలుగింటిని భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. కొత్తగా నలుగురు మంత్రులు వచ్చి చేరాక .. శాఖల కేటాయింపు చేయాల్సి ఉంటుంది. అయితే పాత మంత్రులు కొందరు తమ శాఖలను మార్చాలని కోరుతుండగా.. మరోవైపు సీఎం సైతం పనితీరు ఆధారంగా శాఖల మార్పులు చేర్పులు చేయాలని చూస్తున్నారట. ఈ విషయాన్ని ఇప్పటికే పార్టీ అధిష్టానానికి చెప్పి గ్రీన్ సిగ్నల్ తీసుకున్నారట ముఖ్యమంత్రి. ఇదే విషయంపై సహచర మంత్రులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో భేటీ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఇండికేషన్ కూడా ఇచ్చారట.శాఖల విషయంలో కొందరు మంత్రులు కాస్త అసంతృప్తిగా ఉన్నారని గాంధీభవన్‌లో వినిపిస్తున్న టాక్. ముఖ్యంగా ఆర్థికశాఖను నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన శాఖను మార్చాలని కోరుతున్నారట. ఈ మధ్య కాలంలో ఫైనాన్స్ బిల్లులకు సంబంధించి పొలిటికల్ సర్కిళ్లలో రకరకాల చర్చలకు దారి తీస్తోంది. ఏకంగా అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. కమిషన్ల ప్రభుత్వమని.. బిల్లులు క్లియర్ చేయడానికి ఆర్థికశాఖ 20శాతం కమిషన్ తీసుకుంటుందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇలాంటి ఆరోపణలు ఎక్కువ అవుతుండటంతో.. ఆర్థికశాఖ నుంచి దూరంగా ఉండాలని భావిస్తున్నారట భట్టి. అందుకే ఈ శాఖ మరెవరికైనా ఇవ్వాలని కోరుతున్నారట.ఇక ఇరిగేషన్‌శాఖ మంత్రిగా ఉన్న ఉత్తమ్‌కుమార్ రెడ్డి కూడా తన శాఖ మార్చాలని హైకమాండ్‌ను రిక్వెస్ట్ చేస్తున్నారట. అలాగే వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న దామోదర రాజనర్సింహ సైతం తనకు శాఖ మార్చి విద్యాశాఖను ఇవ్వాలని కోరుతున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. మరోవైపు పొంగులేటి దగ్గర ఉన్న శాఖల్లో కూడా మార్పులు చేర్పులు ఉంటాయనే ప్రచారం జరుగుతోంది.ఇక ఇద్దరు మహిళా మంత్రులు సైతం తమ శాఖల్ని మార్పులు చేయాలని కోరుతున్నారట. మంత్రి సీతక్క తనకు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ కావాలని కోరుతున్నారు. ఒక ఎస్టీ మహిళగా తమ వర్గానికి చెందిన శాఖను ఇవ్వాలని డిమాండ్ వినిపిస్తున్నారు. మరో మహిళా మంత్రి కొండా సురేఖ సైతం తన దగ్గర ఉన్న దేవదాయ, అటవీశాఖ కాకుండా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కావాలని కోరుతున్నారట.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొండా సురేఖకు  కోసం ట్రై చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇక అమాత్య బెర్తులు కన్ఫామ్ అని కాన్ఫిడెంట్‌గా ఉన్న వారు సైతం శాఖల విషయంలో ముఖ్యమంత్రికి తమ ఆలోచనలను చెప్పారట. ఇప్పటికే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనకు హోంశాఖ కావాలని బాహాటంగానే చెబుతున్నారు. మరోవైపు శాఖల పనితీరు.. కొందరు మంత్రులపై వస్తున్న అవినీతి ఆరోపణల నేపథ్యంలో.. శాఖల మార్పులు చేర్పులు చేయాలని సీఎం రేవంత్ కూడా గట్టి పట్టుదలతో ఉన్నారట. ఈ పరిస్థితుల నేపథ్యంలో పాత, కొత్త వారికి శాఖల కేటాయింపుల సందర్భంగా మార్పులు, చేర్పులు ఖాయమనే చర్చ జరుగుతోంది.తెలంగాణ క్యాబినెట్ విస్తరణ అంశం తుదిదశకు వచ్చినప్పటికీ ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. క్లైమాక్స్‌లో ఛాన్స్ కొట్టేసేందుకు కొందరు ట్రై చేస్తుంటే.. మంత్రిగా బెర్త్ కన్ఫామ్ అయినవారు శాఖలపై దృష్టి పెట్టారు. మరోవైపు సీనియర్ మంత్రులు కూడా తమ శాఖలు మార్చాలని కోరుతున్నారు ఎలా ఉన్నా కాంగ్రెస్ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందనేది వేచి చూడాలి.

# యోగి వర్సెస్ స్టాలిన్...

లక్నో, ఏప్రిల్ 2, జాతీయ విద్యా విధానంలోని త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మధ్య వివాదం తీవ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలోని కొన్ని పాఠశాలల్లో తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, బెంగాలీ, మరాఠీ వంటి భాషలను బోధిస్తున్నామని, దీనివల్ల ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టిస్తున్నామని ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. 'ఇలా చేయడం వల్ల రాష్ట్రం చిన్నదైపోతుందా?' అని ప్రశ్నిస్తూ, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్‌పై విమర్శలు గుప్పించారు. స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం స్టాలిన్ త్రిభాషా విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని, ఇది యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తుందని ఆరోపించారు.యోగి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత కార్తీ చిదంబరం స్పందించారు. 'యూపీలో తమిళం బోధించే ఉపాధ్యాయులు ఎంత మంది ఉన్నారు? తమిళం నేర్చుకునేందుకు ఎంత మంది



విద్యార్థులు నమోదు చేసుకున్నారు?' అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. తమిళనాడు విద్యార్థులు హిందీని తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం లేదని, రాష్ట్రానికి వచ్చే కార్మికులు తమిళం నేర్చుకోవాలని, హిందీని బలవంతంగా రుద్దే ఆలోచనను విరమించాలని ఆయన డిమాండ్ చేశారు.త్రిభాషా విధానంపై యోగి, స్టాలిన్ మధ్య ఇటీవల మాటల యుద్ధం తీవ్రమైంది. స్టాలిన్ ఓటు బ్యాంకు భయంతోనే ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని యోగి విమర్శించగా, స్టాలిన్ దీనిని 'పొలిటికల్ డార్క్ కామెడీ'గా అభివర్ణించి ఎద్దేవా చేశారు. ఔఇఖ?2020లోని త్రిభాషా సూత్రం ప్రకారం, విద్యార్థులు మూడు భాషలు నేర్చుకోవాలి, అందులో రెండు జాతీయ భాషలు ఉండాలని కేంద్రం చెబుతోంది. అయితే, హిందీని బలవంతంగా రుద్దడానికే ఈ విధానం తెచ్చారని తమిళనాడు వంటి రాష్ట్రాలు ఆరోపిస్తున్నాయి.వివాదం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. భాషా విధానం రాజకీయ, సాంస్కృతిక సున్నితత్వాలను తాకుతుండటంతో, ఈ అంశంపై రాష్ట్రాలు, కేంద్రం మధ్య సమన్వయం కీలకంగా మారింది. త్రిభాషా విధానం విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందా లేక భాషా వివాదాలను మరింత రెచ్చగొడుతుందా అనేది చూడాల్సి ఉంది.

## కంచె గచ్చిబౌలి భూముల్లో రేపటి దాకా ఎలాంటి పనులు చేయొద్దు.. రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఏప్రిల్ 2 కంచె గచ్చిబౌలి భూముల్లో గురువారం వరకు ఎలాంటి పనులు చేయొద్దని ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బుధవారం తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తరపున న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ప్రభుత్వం గతేడాది జీవో 54 తీసుకువచ్చిందని.. దాని ద్వారా 400 ఎకరాలను టీజీఐఐసీకి అప్పగించారని తెలిపారు. చెట్లను కొట్టేసి, భూమిని చదును చేస్తున్నారని.. అటవీ ప్రాంతాన్ని కొట్టేయాలంటే నిపుణుల కమిటీ వేయాల్సిందేనన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధికారులు పని చేస్తున్నారని, సుప్రీంకోర్టు తీర్పునకు లోబడే ప్రభుత్వాలు పని చేయాలన్నారు.ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. 2004లో ఈ భూమిని ఐఎంజీ అకాడమీకి అప్పగించారని, ఒప్పందం ప్రకారం ఐఎంజీ ఆ భూములను వినియోగించలేదని తెలిపారు. ఐఎంజీకి కేటాయించిన భూములను అప్పటి ప్రభుత్వం రద్దు చేసిందని, ఈ భూముల్లో అటవీ భూమి అని ఎక్కడా లేదని, ఈ భూమికి ఆనుకొని ఉన్న హెచ్‌సీయూ భూముల్లో భారీ భవనాలు నిర్మించారన్నారు. ఈ భూమికి సమీపాన నాలుగు హెలీప్యాడ్‌లు ఉన్నాయని, హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో పాములు, నెమళ్లు, చెట్లు ఉన్నాయంటూ ఏజీ వాదనలు వినిపించారు. పిటిషనర్ల వాదనలను బట్టి ఆయా ప్రాంతాలను అటవీ భూమిగా ప్రకటించాలని.. ఈ లెక్కనా హైదరాబాద్ మహానగరంలో ఎక్కడా నిర్మాణాలు చేపట్టకూడదన్నారు. ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి పనులు చేయొద్దని ఆదేశించింది.



# తీవ్రరూపం దాలుస్తున్న హెచ్ సీయూ భూముల వివాదం

హైదరాబాద్, ఏప్రిల్ 2, (న్యూస్ పల్స్) సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే.. ప్రభుత్వానికి భూముల వేలం వేయక తప్పని పరిస్థితి. ఎప్పటి నుంచో ఈతతంగం జరుగుతుంది. ఇది కొత్తేమీ దకాదు. కాకుంటే ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అని విద్యార్థులు ఆందోళనకు దిగడం, దీనికి రాజకీయ రంగు పులుము కోవడంతో ఒకింత ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ హెచ్.ఎం.డీ.ఏ పరిధిలోని భూములను విక్రయించడంతో పాటు వేలం వేయడం ద్వారా వచ్చిన అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా వినిపిస్తుంది. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హాఆమీలను అమలు చేయాలంటే అవసరమైన నిధులు అవసరం. హెచ్.సి.యూ భూములను ఇంచు కూడా తీసుకోలేదు కేంద్రం నుంచి నిధులు అందక.... ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో కేంద్రం నుంచి అంత సహకారం అందదన్నది అందరికీ తెలిసిందే. ప్రత్యేక నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలయ్యే అవకాశాలు లేవు. ఇక ఆదాయాన్ని పెంచుకునేందుకు కూడా ప్రజలపై పన్నుల భారాన్ని పెంచాలన్నా అది ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందన్న భావన కాంగ్రెస్ నేతల్లో ఉంది. ఇటు ప్రజలపై ఛార్జీల భారం మోయలేక, అటు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాక పోవడంతో హామీలను అమలు చేయాలన్నా ప్రభుత్వానికి భూముల వేలం తప్పని సరి. అయితే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి పక్కనే ఉన్న భూముల జోలికి పోవడమే ఇప్పుడు ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. కొద్ది రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. వారంతా హెచ్.సి.యూకి చెందిన భూములను ఎలా విక్రయిస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. అయితే ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందని భూములు కావని, గతంలోనే ప్రభుత్వానికి ఈ భూముల బదలాయింపు జరిగిందని, న్యాయస్థానాల్లో కూడా కేసులు నడిచాయని ప్రభుత్వ గుర్తు చేస్తుంది. గత రెండు రెండో రోజుల నుంచి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో జేసీబీలు చదును చేస్తుండటంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. వీరికి బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తోడయ్యారు. దీంతో ఇది ప్రభుత్వానికి తలనొప్పిగా మారి చికాకును కల్గిస్తుంది. అందువల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులుతో సమావేశమయై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంపై ఆయన సమీక్ష జరిపారు. ప్రజా సంఘాలతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా సమావేశమై వారికి ఈ భూముల బ్యాక్ గ్రౌండ్ ను వివరించే ప్రయత్నం చేశారు. ఇవి ప్రభుత్వానికి చెందిన భూములు కావడంతోనే తాము వేలం వేయడానికి నిర్ణయించామని, కంచె గచ్చిబౌలిలో గతంలో ఈ స్థలం ప్రభుత్వానికి హెచ్.సి.యూ స్వాధీనం చేయడంతో దానికి ప్రత్యామ్నాయంగా భూమిని కూడా కేటాయించినట్లు గుర్తు చేశారు. మొత్తం మీద ఆదాయం పెంచుకోవాలన్న కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నానికి రాజకీయ పార్టీలు గట్టిగానే అడ్డుకుంటున్నాయి. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# జగన్ చేసిన తప్పే రేవంత్ చేస్తున్నారా...



హైదరాబాద్, ఏప్రిల్ 2, (న్యూస్ పల్స్) వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఎనుముల రేవంత్ రెడ్డి.. ఇద్దరూ రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతలే. ఒకరు ఆంధ్రప్రదేశ్ సీఎంగా పని చేయగా.. మరొకరు ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి. ఇద్దరూ తమ ఇమేజ్‌తో తమ తమ పార్టీలను అధికారంలోకి తెచ్చినవారే. అయితే ఇద్దరూ భిన్న ధ్రువాల్లాంటి వారు. తాను సీఎం అయ్యాక జగన్ కనీసం ఫోన్ చేసి విష్ చేయలేదని ఆ మధ్య రేవంత్ స్వయంగా చెప్పారు. రేవంత్ గతంలో టీడీపీలో పని చేయడం.. చంద్రబాబు శిష్యుడనే ముద్ర.. తెలుగుదేశం అనుకూల మీడియా సపోర్ట్ ఉండటంతోపాటు.. జగన్, కేసీఆర్ మధ్య మంచి సంబంధాలు ఉండటమే దీనికి కారణం కావచ్చు.ఇక ఇద్దరి మధ్య సారూప్యతల విషయానికి వస్తే.. ఇద్దరూ జగమొండిగా పేరు తెచ్చుకున్నవాళ్లే. ఎన్ని ఆటంకాలు వచ్చిన తమకు నచ్చిన పని చేసుకుంటూ ముందుకెళ్లే స్వభావం ఉన్న నేతలే వీరిద్దరూ. అదే వీరి బలం, అదే వీరి బలహీనత కూడా.తాజాగా కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం తెలంగాణ వ్యాప్తంగా దుమారం రేపుతున్న వేళ.. రేవంత్ రెడ్డి చేస్తున్న పని జగన్‌ను గుర్తుకు తెచ్చింది. జగన్ అధికారంలో ఉన్నప్పుడు.. మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకొచ్చి.. విశాఖపట్నాన్ని ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌గా ప్రకటించిన సంగతి తెలిసిందే కదా. మరోసారి అధికారంలోకి వస్తే విశాఖ నుంచే పాలన వ్యవహారాలు చక్కబెట్టాలని జగన్ భావించారని.. అందుకే రుషికొండపై ప్యాలెసులు నిర్మించారని చెబుతుంటారు.ఈ ప్యాలెస్‌ల నిర్మాణం కోసం సముద్రపు ఒడ్డున పచ్చల హారంలా ఉండే రుషికొండకు గుండుకొట్టినట్టుగా చేశారంటూ గతంలో ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టాయి. రుషికొండ ప్యాలెస్ వ్యవహారం ఎన్నికల ప్రచారంలో టీడీపీకి, కూటమికి ఓ అస్త్రంలా పనికొచ్చింది. ఈ వ్యవహారం వైసీపీని ఇరుకునపెట్టింది. విశాఖపట్నంతోపాటు ఉత్తరాంధ్రలో వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది.ఇప్పుడు కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలోనూ రేవంత్ రెడ్డి సర్కారు పట్ల జనంలో వ్యతిరేకత కనిపిస్తోంది. న్యూట్రల్‌గా ఉండేవారు సైతం సోషల్ మీడియాలో ఈ విషయమై గళం విప్పుతున్నారు. ఇక బీఆర్ఎస్, బీజేపీ సంగతి చెప్పక్కర్లేదు. కంచ గచ్చిబౌలి ప్రభుత్వ భూమే కావచ్చు.. దానికి హెచ్‌సీయూకి సంబంధం లేని మాట నిజమే కావచ్చు. కానీ ఆ 400 ఎకరాల భూమి కాలక్రమంలో ఓ చిట్టడివిలా మారింది. ఈ చిట్టడివిలో రకరకాల చెట్లు, పక్షులు, వన్యప్రాణులు ఉన్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అక్కడ నీటి వనరులు కూడా ఉన్నట్లు వీడియోలను బట్టి తెలుస్తోంది. జేసీబీలు చదును చేస్తున్నప్పుడు నెమళ్లు రోదిస్తున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి.

# ఆర్థిక వనరుగా మారిన ఇప్పపువ్వు

## మన్ కీ బాత్ లో మోడీ ప్రస్తావన



అదిలాబాద్, ఏప్రిల్ 2, (న్యూస్ పల్స్)ఇప్పపువ్వు.. వేసవి కాలంలో మాత్రమే లభించే ప్రత్యేకమైన పువ్వు. ఈ పువ్వు ఆదివాసీలకు ఆర్థిక వనరుగా మారి జీవనోపాదినిస్తోంది. గత దశాబ్దం క్రితం ఈ ఇప్పపూలతో నాటు సారా తయారుచేసే వారే గిరిజనులు. ప్రభుత్వం సహాయ సహకారాలు అందించడంతో గిరిజన మహిళల రక్తహీనతను తగ్గించేందుకు ఇప్ప పువ్వుతో లడ్డూలను తయారు చేసేందుకు ముందుకొచ్చారు ఆదివాసీ గిరిజన మహిళలు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలో దేశంలోనే తొలిసారిగా 2020లో పైలట్ ప్రాజెక్టు కింద భీంబాయి సహకార సంఘం పేరిట ఇప్పపువ్వు లడ్డూల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో 1,845, కుమురం భీం అసిఫాబాద్ జిల్లాలో 817 మంది గిరిజన గర్భిణులకు ఈ ఇప్పపువ్వు లడ్డూలను అధికారులు అందించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆశ్రమ స్కూళ్లలో చదువుతున్న గిరిజన విద్యార్థినులకు ఈ లడ్డూలను సరఫరా చేస్తున్నారు. అధికారులు నెలకు దాదాపు 20 క్వింటాళ్ల ఇప్పపువ్వు లడ్డూలను భీంబాయి సంఘం నుంచి కొనుగోలు చేసి విద్యార్థినులకు అందిస్తున్నారుమన్ కీ బాత్‌లో ఈ విషయాన్ని మోదీ ప్రస్తావించడంతో సర్వత్ర ఇప్పపువ్వు లడ్డూ చర్చనీయాంశమైంది. ఆదిలాబాద్ జిల్లా సోదరీమణులు ఇప్పపువ్వుతో కొత్త ప్రయోగం చేశారన్నారు మోడీ. రకరకాల వంటలు చేస్తున్నారని.. వీటిని ప్రజలు చాలా ఇష్టంగా తింటున్నారని? వారి వంటల్లో ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయం, కమ్మదనం కనిపిస్తుందని ప్రదాని మోదీ ప్రశంసించారు. ప్రధాని ప్రశంసించడంపై భీంబాయి ఆదివాసీ మహిళా సంఘం అధ్యక్షురాలు కుమ్ర భాగుబాయి, ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పరిశ్రమను విస్తరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.ఇప్పపువ్వుతో తయారు చేస్తున్న లడ్డూలను గిరిజన గర్భిణులు, బాలింతలు, రక్తహీనతతో బాధపడుతున్న వారికి కూడా అందజేస్తున్నారు. ఒక లడ్డూ 20 గ్రాముల బరువుంటుండగా.. కిలో లడ్డూల ధర రూ.300గా నిర్ణయించారు. కిలో లడ్డూ తయారీకి 400 గ్రాముల ఇప్పపువ్వులు, 190 గ్రాముల బెల్లం, 190 గ్రాముల పల్లీలు, 190 గ్రాముల నువ్వులు, 30 గ్రాముల కిస్మిస్, మంచి నూనెను కలిపి తయారు చేస్తారు. లడ్డూల తయారీ కోసం ముందుగా ఇప్పపువ్వును సేకరిస్తారు. సేకరించిన ఇప్పపువ్వును ఆరుబయట ఎండలో ఆరబెడతారు. ఆ తర్వాత వాటిని నూనెలో వేయిస్తారు. వేయించిన నువ్వులు, పల్లీలను దానికి జత చేసి చల్లబడ్డాక బెల్లం కూడా కలుపుతారు. ఈ పదార్థాలతో పాటు కిస్మిస్, యాలకులు, మిరియాలపొడి కలిపి ఉండలుగా చుట్టి లడ్డూలు తయారు చేస్తున్నారు.ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని ఎక్స్ రోడ్ లో ఆదివాసి ఆహారం పేరిట ఆదివాసీ మహిళలు ఇప్పపువ్వు లడ్డు తయారీ కేంద్రాన్ని నడిపిస్తున్నారు. భీంబాయి ఆదివాసీ మహిళ సహకార సంఘం అధ్వర్యంలో ఈ లడ్డూ కేంద్రాన్ని 12 మంది ఆదివాసీ మహిళలు కలిసి నడిపిస్తున్నారు. టీం లీడర్ గా కుమ్ర భాగుబాయి దీన్ని ముందుకూ తీసుకెళ్తున్నారు. గత ఐదేళ్ల కిందట అప్పటి జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ ఈ లడ్డూ కేంద్రానికీ సహకారం అందించారు. దీంతో ఆదివాసీ మహిళలు స్వయం ఉపాధిని పొందుతూ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసి మహిళలలు నెలకొంటున్న రక్త హీనత సమస్యను సైతం దూరం చేస్తున్నారు. ఇప్పపువ్వు ఈ వేసవిలో వస్తుంది. వేసవిలో లభించే ఈ ఇప్పపువ్వులను ఆదివాసి మహిళలు వేకువజామున వెదురుబుట్టలలో సేకరించి ఇంటికి తీసుకొచ్చి ఎండలో ఆరబెట్టి ఈ ఇప్ప పూలతో రక రకాల వంటకాలు తయారు చేసుకొని తింటారు.ఈ ఇప్పపువ్వులను లడ్డు కేంద్రానికి సైతం విక్రయిస్తూ ఆదివాసీ మహిళలు ఉపాధిని సైతం పొందుతున్నారు. ఈ లడ్డులను ఆర్డర్లు ఉన్న చోట బాక్సులలో పెట్టి విక్రయిస్తున్నారు. ఈ లడ్డు తినడానికి ఎంతో కమ్మగా రుచికరంగా ఉంటుంది. ఈ రుచికరమైన ఇప్ప పువ్వు లడ్డులను తింటే మంచి బలం వస్తుంది, ఆరోగ్యానికి ఎంతో బాగుంటుంది. ముఖ్యంగా మహిళలకు ఉన్న రక్త హీనత సమస్య బాగుపడుతుంది. ఈ లడ్డూ తింటే రక్తం వృద్ధి చెందుతుంది. ఆదివాసీ మహిళల స్వయం కృషిని అభినందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పలు సంస్థలు అవార్డులను సైతం అందించారు. 2023లో ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆది మహోత్సవ్ నేషనల్ ట్రైబల్ ఫెస్టివల్ కార్యక్రమంలో.. స్కిల్ డెవలప్‌మెంట్.. ఇక్రిశాట్, జిల్లా కలెక్టర్ ఐటిడిఎ పిఓలు అవార్డులను అందజేశారు.ఇదే విషయాన్ని ఉగాది పర్వదినం సందర్భంగా ప్రదాని నరేంద్ర మోదీ ఇప్పపువ్వు లడ్డూపై ప్రశంసలు కురిపించారు. ఇటివలే రాష్ట్ర ప్రభుత్వం తరపున జార్ఖండ్ రాష్ట్రానికి వెళ్లి ఇప్పపువ్వు లడ్డు వంటకాల తయారీ గురించి అక్కడి ప్రజలకు అవగాహన కలిగించారు భీంబాయి సంఘం సభ్యులు. ఇప్పపువ్వులతో శరీరానికి ఎంతో మేలని, ఈ లడ్డు తినడం వల్ల కండరాలు బలంగా ఉండడంతో పాటు మోకాళ్ళ నొప్పులు రక్తహీనత మొదలైన వ్యాధులను నియంత్రిస్తుందని రక్తం వృద్ధి చెందుతుందని ఇక్రిశాట్ పరిశోధనలోను వెల్లడైందని తెలిపారు.ఆదివాసీ మహిళల కృషిని, వారు తయారుచేసిన పోషకమైన లడ్డూలను ప్రధానమంత్రి మోదీ ప్రశంసించారు. ఇది వారి స్వయం ఉపాధికి ఉదాహరణ మాత్రమే కాదు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఆదిలాబాద్‌కు చెందిన ఈ గిరిజన మహిళల విజయగాథ స్థానిక వనరులను ఉపయోగించడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను ఎలా సృష్టించవచ్చో, సమాజంలో సానుకూల మార్పును ఎలా తీసుకురావచ్చో చూపిస్తుందని ప్రధాని మోదీ కొనియాడారు.


# డెడ్ స్టోరేజీకి చేరిన మూసి నది

నల్గొండ, ఏప్రిల్ 2, (న్యూస్ పల్స్)ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత అతిపెద్ద సాగు, తాగునీటి వనరుగా ఉన్న మూసీ రిజర్వాయర్ లో నీరు అడుగంటింది. జిల్లాలో వర్షాలు సరిగ్గా పడకపోవడం, వేసవిలో ఎండలు తీవ్రం కావడం, ఆయకట్టులో రెండు సీజన్లలో పంట సాగుకు నీటిని విడుదల చేయడంతో మూసీ రిజర్వాయర్లో రోజురోజుకూ నీటిమట్టం తగ్గుతోంది. 645 అడుగుల గరిష్ట నీటిమట్టం గల మూసీ రిజర్వాయర్ ప్రస్తుతం 622 అడుగులకు పడిపోయింది. ఆయకట్టులో యాసంగి వరి పంటలు కోతకు రావడంతో ఇటీవల కాల్వలకు నీటి విడుదల నిలిపివేశారు. మూసీ ప్రాజెక్టుకు లీకేజీల సమస్య వేధిస్తుంది. పూడిక తీయకపోవడంతో క్రమంగా నీటి నిల్వ సామర్థ్యం 4 టీఎంసీల నుంచి ఒక్క టీఎంసీకి పడిపోయింది. మరోవైపు ఉన్న నీటి నిల్వలో ఆవిరి, సీపేజీ, లీకేజీ రూపంలో ప్రతిరోజూ 30 క్యూసెక్కుల నీరు వృథా అవుతోంది. ఆయకట్టులో ప్రస్తుత యాసంగి సీజన్ కు సంబంధించి వరి పంట కోతకు రావడంతో ఒకట్రెండు రోజుల్లో కాల్వలకు నీటి విడుదలను నిలిపివేయనున్నారు. 4.46 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం గల మూసీ రిజర్వాయర్లో ప్రస్తుతం 0.75 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. ప్రస్తుతం ప్రాజెక్ట్ లో 622 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా మరో ఎనిమిది అడుగుల నీరు తగ్గితే నీటిమట్టం డెడ్ స్టోరేజీకి చేరుకుంటుంది. 615(0.5 టీఎంసీలు) అడుగులకు నీటిమట్టం చేరితే ఒండ్రుతో కూడిన నీరు మాత్రమే రిజర్వాయర్లో ఉంటుంది. కనీసం పశువులు తాగేందుకు కూడా వీలుండదు. మరో రెండు నెలలు గడిస్తే గాని వర్షాలు కురిసి రిజర్వాయర్లో లోకి నీరు వచ్చే అవకాశం లేదు. అప్పటివరకు ప్రాజెక్టులో నీరు పూర్తిగా అడుగంటే ప్రమాదముందని అధికారులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత యాసంగి సీజన్ వరి పంట చేతికొచ్చే వరకు నీరందిస్తారోలేదోనని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. మూసీ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ద్వారా ఆయకట్టులో పరిధిలోని నకిరేకల్, సూర్యాపేట, మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గాల్లో 42 గ్రామాల్లో 33 వేల ఎకరాల భూములకు సాగునీరు అందుతుంది. గతేడాది జూన్లో మూసీ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండడం వల్ల వానాకాలం, యాసంగి సీజన్లో రెండు పంటలకు నీటిని విడుదల చేశారు. గత డిసెంబర్ 20 నుంచి యాసంగి పంట సాగుకు మూసీ కుడి, ఎడమ కాల్వలకు అధికారులు మొదటి విడత నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం రెండు కాల్వలకు చివరిదైన నాలుగో విడత నీటి విడుదల కొనసాగుతోంది. కుడి కాల్వకు 201 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 147 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

# ధర్మ పరిరక్షణకు సనాతన హిందూ ధర్మమే మార్గం

## పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శాంతానందస్వామి

పెద్దపల్లి ప్రతినిధి: ధర్మ పరి రక్షణకు సనాతన హిందూధర్మమే సర్వజగద్రక్ష అని శ్రీశ్రీశ్రీ శాంతానందస్వామి అన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆద్వర్యంలో బజరంగదళ్ చేపట్టిన వీరహనుమాన్ విజయ యాత్ర ఆయన ప్రసంగిస్తూ, ధర్మరక్షణ కొరకు ప్రతీ ఒక్కరు హనుమంతుడివలే కదలాలని పిలుపునిచ్చారు. సనాతన హిందూ ధర్మమే ప్రపంచానికి మూల దారమని అభివర్ణించారు.విశ్వవ్యాప్తంగా సనాతన హిందూ ధర్మం వేగంగా విస్తరిస్తోందని, బలమైన ప్రాచీన మూలాలే ఇందుకు కారణమని పేర్కొన్నారు. అనేక యేళ్ళపాటు హిందూధర్మం పట్ల విషాన్ని చిమ్మిన పాలకుల అసలు నిజస్వరూపం బయటపడుతోందన్నారు. హిందూ ధర్మాన్ని మరిన్ని తరాలకు అందించేలా తమ కార్యచరణ ఉండబోతుందన్నా రు. బజరంగదళ్ చేపట్టిన వీరహనుమాన్ విజయయాత్రతో పట్టణ మంతా మారుమ్రోగి పోయింది. జిల్లా వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన కార్యకర్తలతో పట్టణం కాశాయవర్ణంగా మారింది. శోభాయాత్ర సందర్భంగా హనుమంతుడి ఉత్సవమూర్తి ప్రత్యేకంగా నిలిచింది. కార్యకర్తలు భారీగా తరలిరావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ శోభాయాత్రలో జిల్లా అధ్యక్షుడు స్వరూప్ కిరణ్ గౌడ్, కార్యదర్శి నాగులమల్యాల సత్యం, రాష్ట్ర నాయకులు అయోధ్య రవి, నగర కార్యదర్శి కొట్టె మహేందర్, బజరంగదళ్ జిల్లా కన్వీనర్ సంపత్ యాదవ్, బజరంగదళ్ పెద్దపల్లి నగర కన్వీనర్ బోలవేన మణిదీప్ యాదవ్, వేల్పుల రమేష్, సత్సంగ ప్రముఖ్ బొమ్మకంటి రవికుమార్, పెరిక శ్రీను, పొలం మహేష్, రైతు రాకేష్, గాండ్ల అభిరామ్, గుమ్మడి వంశీ, అఖిల్, గుమ్మడి సిద్దు, సాయి, బిజెపి నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, పల్లె సదానందం, బెజ్జంకి దిలీప్ కుమార్, జంగా చక్రధర్ రెడ్డి, పెండ్యాల కరుణాకర్, వెళ్ళంపల్లి శ్రీనివాస రావు, పర్శ సమ్మయ్య, మౌటం నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.



# నీటి కొరత షూరూ...



హైదరబాద్, ఏప్రిల్ 2 (న్యూస్ పల్స్), హైదరాబాద్ నగరంలో భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. నగర అభివృద్ధి వేగంగా జరుగుతున్నప్పటికీ.. దీని ప్రభావం భూగర్భ జలాలపై తీవ్రంగా పడింది. ఇటీవల జలమండలి జరిపిన ఒక సర్వేలో హైదరాబాద్ పరిధిలోని చాలా ప్రాంతాల్లో భూగర్భ జలాలు తీవ్రమైన స్థాయిలో పడిపోవడం గుర్తించబడింది. ఔటర్ రింగ్ రోడ్డు వరకూ 948 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్వహించిన సర్వేలో.. కేవలం 27 చదరపు కిలోమీటర్లలోనే జలమండలి సూచించిన స్థాయిలో జలాలు ఉన్నాయని.. మిగతా 921 చదరపు కిలోమీటర్లలో ఈ జలాలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నట్లు నిర్ధారించారుపరిణామం.. నగరంలోని అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతాలైన హైటెక్ సిటీ, మాదాపూర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో కూడా తీవ్ర ప్రభావాన్ని చూపింది. జలమండలి చేసిన సర్వేలు ఈ ప్రాంతాల్లో భూగర్భ జలాలు దాదాపు లేనట్టుగా సూచిస్తున్నాయి. ప్రత్యేకంగా.. ఎఐఇం చుట్టూ దాదాపు 5 కిలోమీటర్ల పరిధిలోని ప్రాంతాలలో వర్షపు నీరు ఎక్కడా భూమిలోకి రాకుండా సిమెంట్ పల్లాలు, ఇతర నిర్మాణాలు అడ్డుకుపోతున్నాయని గుర్తించారు.గత ఏడాది కంటే వర్షపాతం ఎక్కువ అయినప్పటికీ.. అందులోని నీరు ఎక్కువగా గ్రౌండ్‌వాటర్‌కు చేరకుండానే.. మూసీ నదిలోకి లేదా డ్రైనేజీ ద్వారా వెళ్లిపోతున్నట్లు కనిపిస్తోంది. ఈ పరిస్థితుల వల్ల.. నగరంలోని ప్రజలు 11,000 ట్యాంకర్లను ప్రతిరోజూ తమ అవసరాల కొరకు బుక్ చేస్తున్నారు. 2024లో.. నగరంలో 586 వాటర్ ట్యాంకర్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కానీ ఇప్పుడు 678 వాటర్ ట్యాంకర్లు వినియోగంలో ఉన్నాయి.ఈ పరిస్థితికి పరిష్కారం చూపడానికి జలమండలి 81 వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసింది. కానీ ఈ డిమాండ్ పెరిగిపోవడంతో.. జలమండలి మరో 17 కొత్త స్టేషన్లను ప్రారంభించడానికి సిద్ధమైంది. హైదరాబాద్‌లోని అగ్రనగరాలు.. హైటెక్ సిటీ, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, నిజాంపేట్, మాదాపూర్, ప్రగతి నగర్, మణికొండ, ఎస్సార్ నగర్ ప్రాంతాలు ఇప్పటికే అత్యధికంగా వాటర్ ట్యాంకర్ల డిమాండ్‌ను ఎదుర్కొంటున్నాయి. పలు అపార్ట్మెంట్లలో బోర్లు పని చేయక.. వాటర్ ట్యాంకర్లపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది.ఈ పరిస్థితి.. పర్యావరణ రక్షణకు సంబంధించిన ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. జల వనరులను సురక్షితంగా కాపాడుకోవడం.. వాటి వినియోగాన్ని సక్రమంగా నిర్వహించడం.. తద్వారా భవిష్యత్తులో నీటి సమస్యలను నివారించడానికి ప్రజలు , అధికారులు కలిసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కాలువలో మహిళ మృతదేహం

వికారాబాద్ పెద్దేముల్ మండల కేంద్రంలో పెద్ద కానల్ వద్ద గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం అయింది. మహిళ ఒంటిపై ముఖంపై కాల్చిన గాయాలు. వున్నాయి. దుండగులు హత్య చేసి నీటి కాలువలో పడేసినట్టుగా అనుమానాలు వున్నాయి. పెద్దమూల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# ఉప్పల్ స్టేడియంను ముట్టడించిన యూత్ కాంగ్రెస్

హైదరాబాద్ హెచ్ సి ఏ వైఖరిని నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ ఆధ్వర్యంలో ఉప్పల్ క్రికెట్ స్టేడియం ను యూత్ కాంగ్రెస్ నాయకులు ముట్టడించారు. హెచ్ సి ఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావును వెంటనే సస్పెండ్ చేయాలని నినాదాలు చేసారు.

# రోజూ ఇదో చెంచా తింటే .. చిరుత పులిలా చెలరేగిపోతారు!



అవిసె గింజలు, చిన్నవిగా కనిపించే ఈ గింజలు, ఆరోగ్యానికి చేసే మేలు మాత్రం చాలా గొప్పది. వీటిలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ఫైబర్, లిగ్నాన్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అందుకే వీటిని సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. అనేక రోగాలను తగ్గించే గుణాలు ఈ గింజల్లో ఉన్నాయి. రోజూ ఒక చెంచా అవిసె గింజల పొడిని తీసుకోవడం వలన మన శరీరానికి ఎన్నో విధాలుగా మేలు జరుగుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. దీనివల్ల రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయి, రక్తపోటు నియంత్రణలో ఉంటుంది, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.! జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో చాలా ముఖ్యమైనది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది, పేగు కదలికలను సులభతరం చేస్తుంది, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాకుండా, ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీని వలన అతిగా తినడం తగ్గుతుంది, బరువు నియంత్రణలో కూడా సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: ఈ గింజలలోని ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫైబర్ ఆహారం నుండి చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తుంది, దీని వలన రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా ఉంటాయి. ఇది మధుమేహం ఉన్నవారికి లేదా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: అవిసె గింజలలో ఫైబర్ , ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఈ రెండూ బరువు తగ్గడానికి సహాయపడతాయి. ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీని వలన తక్కువ ఆహారం తీసుకుంటాము. ఆరోగ్యకరమైన కొవ్వులు జీవక్రియను పెంచుతాయి . కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మం , జుట్టు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు చర్మాన్ని తేమగా ఉంచుతాయి, పొడిబారకుండా చేస్తాయి . చర్మం మృదువుగా మరియు కాంతివంతంగా ఉండటానికి సహాయపడతాయి. యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి, వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తాయి . చర్మ వ్యాధులను నివారిస్తాయి. అలాగే, అవిసె గింజలు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి, జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచుతాయి. కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ సమస్యలను తగ్గిస్తుంది. అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు , లిగ్నాన్స్ ఉంటాయి. ఈ రెండింటికి శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. దీర్ఘకాలిక మంట అనేక ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది, అవిసె గింజలు దీన్ని నివారించడంలో సహాయపడతాయి. కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఉన్నవారికి అవిసె గింజలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: అవిసె గింజలలో యాంటీఆక్సిడెంట్లు , పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. బలమైన రోగనిరోధక వ్యవస్థ వ్యాధులు , ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో లిగ్నాన్స్ ఉంటాయి. ఇవి ఫైటోఈస్ట్రోజెన్‌లు, ఇవి శరీరంలో ఈస్ట్రోజెన్ హార్మోన్ లాగా పనిచేస్తాయి. లిగ్నాన్స్ మహిళల్లో హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి, ముఖ్యంగా రుతుక్రమం ఆగిన తర్వాత వచ్చే సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. క్యాన్సర్ నివారణకు సహాయపడుతుంది: అవిసె గింజలలో లిగ్నాన్స్ , యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ రెండింటికి క్యాన్సర్ నివారణ లక్షణాలు ఉన్నాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, అవిసె గింజలు రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అయితే, ఈ విషయంలో మరింత పరిశోధన అవసరం. ఎలా తీసుకోవాలి: అవిసె గింజల పొడిని రోజుకు ఒక చెంచా తీసుకోవడం చాలా సులభం. మీరు దీన్ని వివిధ రకాలుగా తీసుకోవచ్చు. దీనిని స్మూతీలలో కలుపుకోవచ్చు. పెరుగు లేదా ఓట్‌మీల్‌లో కలిపి తీసుకోవచ్చు. సలాడ్‌లు లేదా కూరగాయలపై చల్లుకోవచ్చు. బేకింగ్ వంటకాల్లో ఉపయోగించవచ్చు. నేరుగా నీటితో కలిపి తీసుకోవచ్చు. అయితే అవిసె గింజలను ఎప్పుడూ వేయించకుండా లేదా వేడి చేయకుండా తీసుకోవాలి. వేడి చేస్తే వాటిలోని పోషకాలు తగ్గిపోతాయి. ఈ పొడిని నిల్వ చేయడానికి గాలి చొరబడని కంటైనర్‌లో రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. అవిసె గింజల పొడిని తీసుకునేటప్పుడు తగినంత నీరు త్రాగాలి, ఎందుకంటే అవి ఫైబర్ అధికంగా కలిగి ఉంటాయి. మీరు ఏదైనా వైద్యపరమైన సమస్యలతో బాధపడుతుంటే లేదా మందులు వాడుతుంటే, అవిసె గింజల పొడిని తీసుకునే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# పరగడుపున ఈ నీళ్ళను తాగితే... షుగర్ తో పాటు వంద రోగాలకు స్వస్తి!

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఆరోగ్యంగా ఉండాలి అనుకునేవారు ప్రతిరోజు మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే దినుసులను గురించి తెలుసుకొని వాటిని ఉపయోగించాలి. అలా మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే వాటిలో మెంతులు ఒకటి. మెంతులను రాత్రి నీళ్లలో నానబెట్టి తెల్లవారుజామున తాగితే అనేక అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. మెంతులు మీ డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుంది. బరువు పెరగకుండా నిరోధిస్తుంది. మీ ఆకలిని అదుపులో ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేస్తుంది. మెంతి గింజల నీటితో ఆరోగ్యం ప్రతిరోజు ఒకటి నుంచి రెండు టీ స్పూన్ల మెంతి గింజలను రాత్రిపూట నానబెట్టి పరగడుపున తాగితే మీ జీవక్రియ వేగవంతం కావడమే కాకుండా రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రించేలా చేస్తుంది. ప్రతిరోజు ఉదయం పరగడుపున మెంతి గింజల నీళ్లను తాగితే జీర్ణ క్రియ మెరుగుపడుతుంది. ఫైబర్ జీర్ణవ్యవస్థలోని ఆహార కదలికలను ప్రోత్సహించడంతోపాటు మలబద్ధకాన్ని నివారిస్తాయి. బరువును తగ్గించే మెంతి గింజల నీళ్ళు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడమే కాకుండా డయాబెటిస్ ను కంట్రోల్ లో ఉంచుతుంది. మెంతి గింజల నీరు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది .మెంతి గింజలలో ఉండే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి, గుండె జబ్బులను నివారించడానికి ఉపయోగపడుతుంది. మెంతి గింజల నీళ్లు మన బరువును తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఇది మనకు కడుపు నిండిన భావనను కలిగించి అధిక ఆహారం తీసుకోకుండా చేస్తుంది. మెంతి గింజల నీళ్లతో రోగ నిరోధక శక్తి మెంతి గింజల నీళ్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మెంతి గింజలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మొటిమలు లేదా మచ్చలను తగ్గించడంలో సహాయ పడతాయి. మెంతి గింజల నీళ్లు రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు, శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతాయి. ఇది నొప్పులను, వాపులను తగ్గిస్తుంది. ఆర్థరైటిస్ వంటి లక్షణాలను తగ్గించడానికి కూడా మెంతి గింజల నీళ్లు ఉపయోగపడతాయి. మెంతి గింజల నీళ్ళతో జుట్టుకు ఆరోగ్యం మెంతి గింజలు నీళ్లు గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. మహిళలలో రుతు సమస్యలను తగ్గిస్తాయి. జుట్టు పెరుగుదలకు మెంతి గింజల నీళ్లు ఉపయోగపడతాయి. మెంతి గింజలు ప్రోటీన్, నికోటినిక్ ఆమ్లానికి మంచి మూలం. ఇవి జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మెంతి గింజల నీళ్లు తాగడం వల్ల ఇది జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.








# ఈ మసాలా దినుసులతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు!



మన నిత్యజీవితంలో ఉపయోగించే మసాలా దినుసులు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి అనే విషయం ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా తెలుసుకోవాలి. మసాలా దినుసులను మనం వివిధ రకాల వంటకాలలో సువాసనను, రుచిని పెంచడానికి ఉపయోగిస్తూ ఉంటాం. అయితే అటువంటి మసాలా దినుసులు మనకు కావాల్సిన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు దాగున్నాయి .అవి మన శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తున్నాయి. వాటి గురించి ప్రస్తుతం తెలుసుకుందాం. లవంగాలు లవంగాలలో యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. లవంగాలు వంటల రుచిని పెంచడమే కాకుండా జలుబు, దగ్గు, పంటి నొప్పి వంటి సమస్యలకు ఎంతో బాగా పనిచేస్తాయి. లవంగాలను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల మన జీర్ణక్రియ, అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను లవంగాలు నివారిస్తాయి. యాలుకలు వివిధ వంటకాలలో ఉపయోగించే యాలకులు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. యాలుకలను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల అధిక రక్తపోటు నియంత్రించబడుతుంది. డిప్రెషన్ ను తగ్గించడానికి యాలుకలు ఎంతో ఉపయోగపడతాయి. యాలకులు జీర్ణక్రియను మెరుగుపరిచి జీర్ణ సంబంధిత సమస్యలకు పరిష్కారంగా ఉంటాయి. ఒత్తిడిని, ఆందోళనను తగ్గించడంలో యాలుకలు ఎంత బాగా ఉపయోగపడతాయి. దాల్చిన చెక్క దాల్చిన చెక్క మనకు ఆరోగ్యాన్ని ఇవ్వడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అధిక రక్తపోటును తగ్గిస్తుంది. డయాబెటిస్ తగ్గించడానికి కూడా ఎంతగానో దోహదం చేస్తుంది. దాల్చిన చెక్కలో మన చర్మానికి ఆరోగ్యాన్నిచ్చే గుణాలు కూడా ఉన్నాయి. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. బిర్యానీ ఆకు బిర్యానీ ఆకు మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. ఇది యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ లను నివారిస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని కూడా బిర్యానీ ఆకు మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ ను ఒత్తిడిని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. కడుపునొప్పి, తలనొప్పి, జలుబు వంటి వాటికి ఎంతో బాగా ఉపయోగపడుతుంది. బిర్యానీ ఆకులో మన శరీరానికి కావాల్సిన ఎన్నో పోషకాలు ఉంటాయి.

# డయాబెటిస్ రోగులు పుచ్చకాయ తింటే ప్రాణాలకే ప్రమాదమా?


పుచ్చకాయ వేసవి కాలంలో చాలా మందికి ఇష్టమైన పండు, ఇది రుచికరమైనది మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంటుంది. అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినడం గురించి జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినవచ్చా లేదా అనేది తెలుసుకోవడానికి, పుచ్చకాయ యొక్క పోషక విలువలు, గ్లైసెమిక్ సూచిక మరియు గ్లైసెమిక్ లోడ్ గురించి తెలుసుకోవడం ముఖ్యం. పుచ్చకాయలో పోషక విలువలు: పుచ్చకాయలో నీరు ఎక్కువగా ఉంటుంది, దాదాపు 92% నీరు ఉంటుంది. కేలరీలు తక్కువగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు కూడా ఉన్నాయి. దీనిలో విటమిన్ సి, ఎ, పొటాషియం, మెగ్నీషియం, లైకోపీన్ వంటి పోషకాలు ఉన్నాయి. దీనిలోని విటమిన్ ఎ రోగనిరోధక శక్తికి, చర్మ ఆరోగ్యానికి అవసరమైన యాంటీఆక్సిడెంట్. దీనిలోని పొటాషియం రక్తపోటును నియంత్రించడానికి , గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అవసరం. పుచ్చకాయలో ఉండే లైకోపీన్ యాంటీఆక్సిడెంట్, ఇది గుండె జబ్బులు , కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.



చూస్తేనే వాంతులు ఖాయం పుచ్చకాయతో ఆరోగ్య ప్రయోజనాలు: మితంగా తిన్నప్పుడు పుచ్చకాయ డయాబెటిస్ ఉన్నవారికి కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. దీనిలో నీరు ఎక్కువగా ఉంటుంది, ఇది డయాబెటిస్ ఉన్నవారికి ముఖ్యమైనది, ఎందుకంటే వారు నిర్జలీకరణానికి గురయ్యే ప్రమాదం ఉంది. దీనిలోని విటమిన్ సి , లైకోపీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి, ఇవి కణాలను నష్టం నుండి రక్షించడంలో సహాయపడతాయి. పుచ్చకాయలో విటమిన్ ఎ, పొటాషియం , మెగ్నీషియం వంటి విటమిన్లు , ఖనిజాలు ఉన్నాయి, ఇవి మొత్తం ఆరోగ్యానికి అవసరం. దీనిలోని ఫైబర్ తక్కువగా ఉన్నప్పటికీ, ఇది ఇప్పటికీ కొంత ఫైబర్‌ను అందిస్తుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో మరియు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. । గ్లైసెమిక్ సూచిక: గ్లైసెమిక్ సూచిక (ఉఎ) అనేది ఒక ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను ఎంత త్వరగా పెంచుతుందో కొలిచే సంఖ్య. అధిక ఉఎ ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతాయి, అయితే తక్కువ ఉఎ ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయి. గ్లైసెమిక్ లోడ్ అనేది ఆహారంలోని పరిమాణం మరియు ఉఎ రెండింటినీ పరిగణలోకి తీసుకునే సంఖ్య. ఉఒ అనేది రక్తంలో చక్కెర స్థాయిలపై ఒక ఆహారం యొక్క మొత్తం ప్రభావాన్ని మరింత ఖచ్చితంగా అంచనా వేస్తుంది. డయాబెటిస్ రోగులు పుచ్చకాయ తింటే: డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినవచ్చా లేదా అనేది వారి వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితి , రక్తంలో చక్కెర స్థాయిలపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను మితంగా తినవచ్చు. పుచ్చకాయలో చక్కెర ఎక్కువగా ఉన్నప్పటికీ, దానిలో ఫైబర్ , నీరు కూడా ఉన్నాయి, ఇవి చక్కెర శోషణను నెమ్మదిస్తాయి . రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధిస్తాయి. ఇతర ఆహారాలతో కలిపితింటే?: అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను తినేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పుచ్చకాయను చిన్న భాగాలలో తినడం ముఖ్యం. ఒక కప్పు పుచ్చకాయలో దాదాపు 15 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. పుచ్చకాయను ప్రోటీన్ , ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగిన ఇతర ఆహారాలతో కలిపి తినడం రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. మీరు పుచ్చకాయను గింజలు, విత్తనాలు లేదా పెరుగుతో తినవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం: పుచ్చకాయ తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం ముఖ్యం, అది మీ రక్తంలో చక్కెర స్థాయిలను ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకోవడానికి. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినడం గురించి సందేహాలు ఉంటే, వైద్యుడు లేదా డైటీషియన్‌ను సంప్రదించడం మంచిది. వారు మీ వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా సరైన సలహా ఇవ్వగలరు. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను మితంగా తినవచ్చు. పుచ్చకాయలో చక్కెర ఎక్కువగా ఉన్నప్పటికీ, దానిలో ఫైబర్ మరియు నీరు కూడా ఉన్నాయి, ఇవి చక్కెర శోషణను నెమ్మదిస్తాయి . రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధిస్తాయి. అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను తినేటప్పుడు భాగం నియంత్రణను పాటించాలి. రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించాలి.

# నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు భాసిన తొలి అమరుడు మన దొడ్డి కొమురయ్య

## -నేడు ఆయన జయంతి



( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి కొసం భూక్తి కొసం వెట్టిచాకిరి విముక్తి కొసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు భాసిన తొలి అమరుడు మన దొడ్డి కొమురయ్య. హైదరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలు 1946 నుంచి 1948 మధ్య వీరోచిత పోరాటం చేశారు. దీన్నే తెలంగాణ విమోచనోద్యమంగా పిలుస్తారు. తెలంగాణ సాయుధ పోరాటం చరిత్ర వినగానే మొదటగా గుర్తొచ్చేది తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు తొలి అమరుడు దొడ్డి కొమరయ్య. 03 ఏప్రిల్ 1927లో వరంగల్లు జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో సాధారణ గొర్రెల పెంపకందార్ల కుటుంబములో జన్మించాడు. ఇతని అన్న దొడ్డి మల్లయ్య కమ్యూనిస్టు పార్టీ గ్రామ నాయకుడు. విసునూర్ దేశ్‌ముఖ్ రామచంద్రా రెడ్డి తల్లి జానకమ్మా దొరసాని. ఆమె కడికవెండిలో వుండేది. ఈమె ప్రజల పట్ల అతి క్రూరంగా వ్యవహరించేది. మనషులను వెట్టిచాకిరి చేయించడంలో వడ్డీలు వసూలు చేయడంలో రకరకాల శిక్షలు, జరిమానాలు విధించడంలో పేరుగాంచింది. వెట్టి చాకిరికి దొపిడికి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాట సేనాని ఆరుట్ల రాంచంద్రారెడ్డి, కడివెండి వెళ్లి ఆంధ్ర మహా సభ సందేశాన్ని ప్రజలకు వినిపించాడు. దీంతో గ్రామంలో సంఘమేర్పడింది. ఉత్సాహంగా యువతీ యువకులు ముందుకొచ్చారు. దిన దినంగా కడివెండిలో సంఘం బలంగా అయింది. వెట్టచాకిరిని నిర్మూలించారు. దొరలు, విసునూర్ ల ఆటలను అరికట్టించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినసూ నిజాం సంస్థానంలోని ప్రజలకు మాత్రం స్వాతంత్ర్యం లేకపోవడాన్ని ఇక్కడి ప్రజలు జీర్ణించుకోలేక పోయారు. దేశమంతటా స్వాతంత్ర్యోత్సవాలతో ప్రజలు ఆనందంతో గడుపుచుండగా నిజాం సంస్థాన ప్రజలు మాత్రం నిరంకుశ బానిసత్వంలో కూరుకుపోయారు. 1946 జులై 2 న విసునూర్ నైజాం అల్లరి మూకలు రౌడీలతో 40 మంది వచ్చారు. ప్రజలంతా ఏకమై కర్రలు, బడిశెలు, గునపాలు అందుకుని విసునూర్, నిజాం, రజాకర్లను తరిమికొట్టారు. కడివెండి గ్రామంలో 1946 జులై 4న దేశ్‌ముఖ్ తొత్తులకు, రజాకార్లకు వ్యతిరేకంగా గుత్పల సంఘం తిరుగుబాటు లేవదీసింది. మల్లయ్య, కొమురయ్య నాయకత్వంలో ఆ తిరుగుబాటు ముందుకు సాగింది. మల్లయ్య, కొమురయ్యలను మట్టుబెడితే ఉద్యమం ఆపేయవచ్చునని జానకమ్మ దొరసాని ఆలోచించింది. దొరలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఊరేగింపుగా గడీ దగ్గరకు ర్యాలీ రాగానే రజాకార్లు, దొర బంట్లు గడీ లోపలి నుంచి జనంపైకి కాల్పులు జరిపారు. తొలుత దొడ్డి మల్లయ్య మోకాళ్లలో, మంగళి కొండయ్య నుదుట, దొడ్డి నర్సయ్య మోచేతి గుండా తూటాలు వెళ్లాయి. దొడ్డి కొమురయ్య పొట్టను చీల్చుకుంటూ తూటాలు పోవడంతో రక్తపు మడుగులో అతను నేలకొరిగాడు. కొమురయ్య రక్తంతో అక్కడి నేలంతా తడిచింది. నైజాం అల్లరి మూకలు, విసునూర్ తుపాకి తూటాలకు నేలరాలిన అరుణతారగా తెలంగాణ విప్లవంలో చెరగని ముద్రవేసుకున్నాడు దొడ్డి కొమురయ్య. మరణ వార్త జనగాం ప్రాంత ఆంధ్రమహాసభ కార్యకర్తలందరకీ విషాదకరమైన వార్తయింది. దేశ్‌ముఖ్, విసు నూర్ ఆగడాలన ఎదుర్కోవడానికి పాలకుర్తి ప్రాంతం నుంచి యాదగిరిరావు, నిర్మల్ కృష్ణమూర్తి, నాయకత్వంలో ఆరు వేల మంది ప్రజాసైన్యం బయలుదేరింది. అప్పటి వరకూ శాంతియుతంగా సాగిన తెలంగాణ విముక్తి పోరు కాస్తా కొమురయ్య అమరత్వంతో రక్తానికి రక్తం.. ప్రాణానికి ప్రాణం.. అనే నినాదంతో సాయుధ పోరాటంగా మారింది. కొమురయ్య మరణంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి జనం పోటెత్తడంతో దొరల గడీ నేలమట్టమైంది. కొమురయ్య త్యాగంతో మొదలైన పోరాటం హైదరాబాద్ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. ఆంధ్ర మహాసభ కమ్యునిస్టు పార్టీగా అవతరించింది. ఎందరో నేతలు రైతులతో భుజంభుజం కలిపి తుపాకులు పట్టారు. దున్నే వాడిదే భూమి నినాదం మార్మోగింది. లక్షల ఎకరాల భూమి లేని పేదలకు పంచబడ్డాయి.

# ఓటమి ఎరుగని ధీరుడు, హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్



## -నేడు ఆయన వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ఓటమి ఎరుగని ధీరుడు, హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్. క్రీ.శ. ఫిబ్రవరి 19, 1630వ సంవత్సరం వైశాఖమాసపు శుక్లపక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర గల శివనేరి కోటలో శహాజీ, జిజాబాయి పుణ్యదంపతులకు జన్మించాడు. వీరు మహారాష్ట్రలోని వ్యవసాయ కున్బీ కులానికి చెందినవారు. జిజాబాయికి శంభాజీ తర్వాత పుట్టిన కొడుకులు అందరూ మృతి చెందగా ఆమె పూజించే దేవత అయిన శివై (పార్వతి) పేరు శివాజీకు పెట్టింది. శివాజీ తండ్రి షాహాజీ నిజాంషాహీల ప్రతినిధిగా పనిచేస్తూ మొఘల్ రాజులకు వ్యతిరేకంగా అనేక యుద్ధాల్లో పాల్గొన్నాడు. షాజహాన్ దండయాత్ర చేసిన సమయంలో కీలకపాత్ర పోషించాడు. తన సహచరుడిని నిజాంషాహీ ప్రభువు హత్యచేయించడంతో తిరుగుబాటు బావుటాను ఎగురవేసి స్వతంత్ర మరాఠా సామ్రాజ్య స్థాపనకు నాంది పలికాడు. రాజ్య విస్తరణ కోసం చేసిన యుద్ధాలలో పరాజయాన్ని చవిచూశాడు. తండ్రి వద్ద యుద్ధవిద్యలు, రాజనీతి మెలుకువలు నేర్చుకున్న శివాజీ తండ్రి పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనేక నూతన యుద్ధతంత్రాలను రూపొందించాడు. సకలవిద్యలను అవపోసన పట్టిన ఆయన మరాఠాసామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా తన వ్యూహాలను రచించాడు. 17 సంవత్సరాల వయస్సులోనే సూల్తానులలో యుద్ధాలకు తలపడిన శివాజీ బిజాపూర్ సామ్రాజ్యానికి చెందిన తోర్నా కోటను సొంతం చేసుకున్నాడు. యుద్ధ భయంకరుడుగా పేరుపొందిన అఫ్జల్‌ఖాన్ శివాజీ మెరుపు దాడులు, గెరిల్లా యుద్ధ పద్దతులు తెలుసుకుని ఆయనను రెచ్చకొట్టేలా శివాజీకి ఇష్టదైవమైన భావానీదేవి ఆలయాన్ని కూల్చివేశాడు. అఫ్జల్ కుట్రలు తెలుసుకున్న శివాజీ ప్రతాప్‌ఘడ్ కోట లోసమావేశానికి అంగీకరిస్తాడు, ముందు జాగ్రత్తగా ఉక్కుకవచాన్ని ధరించి పిడిబాకును దాచుకుని చర్చలకు సిద్ధమవుతాడు. శివాజీ ని అంతమొందించడమే లక్ష్యంగా పెట్టుకున్న అఫ్జల్ కత్తితో శివాజీపై దాడి చేస్తాడు, ఉక్కుకవచం కారణంగా రక్షించబడిన శివాజీ వెంటనే పిడిబాకులో దాడిచేస్తాడు, సైనికాధికారి చేతిలో అఫ్జల్ ఖాన్ మరణించగా మెరుపుదాడుల్లో సైనాన్ని మట్టికరిపిస్తాడు. ప్రతాప్ ఘడ్ యుద్ధంతో శివాజీ కీర్తిప్రతిష్టలు భారతదేశమంతటా వ్యాపిస్తాయి. ఎందరో హిందూ రాజులు ఆయన కు సంఘీభావం తెలియజేస్తారు. అఫ్జల్‌ఖాన్ మరణాన్ని సహించలేని బిజాపూర్ సుల్తాన్ పదివేలమంది అతిబలవంతులైన సైనికులను శివాజీని అంతమొందించడానికి పంపిస్తాడు. ఐదు వేలమంది మరాఠాయోధులతో హరహరమహా దేవ అంటూ విజృంభించిన శివాజీ వారిని ఊచకోతకోశాడు.

శివాజీ పరాక్రమాలను తెలుసు కున్న మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ముందుజాగ్రత్తగా అపారమైన సైనికశక్తిని, సిద్ది జోహార్ అనే సైనికాధ్యక్షుడిని కొల్హాపూర్‌లో మోహ రిస్తాడు. సమీపంలోని పన్‌హాలా కోటలో వందలమంది అనుచరులతో ఉన్న శివాజీ విషయం తెలుసుకుని కోటనుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తాడు. ఈ యుద్ధంలో అతిఎక్కువమంది సైనికులను కోల్పోయిన శివాజీ సంధికి అంగీకరిస్తాడు. ఈ సంధిలో భాగంగా శివాజీ సామ్రాజ్యం స్వతంత్ర్య రాజ్యంగా గుర్తింపు, సిద్ది జోహార్ విజయానికి బహుమతిగా పన్‌హాలా కోట దక్కింది. సుల్తానులతో శివాజీ చేసిన ఆఖరు పోరు పవన్ ఖండ్ యుద్ధం. శివాజీతో యుద్ధంలో ఎలాగైనా విజయం సాధించాలన్న లక్ష్యంతో ఔరంగజేబు తన మేనమామ షాయిస్తాఖాన్ వెంట లక్షకు పైగా సైన్యాన్ని, ఆయుధాలను ఇచ్చి దక్కన్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆదేశిస్తాడు. అయితే మొగల్‌సేనల ముందు మరాఠి సేనలు నిలువలేక పోతారు. ఓటమిని అంగీకరించిన శివాజీ పూణే వదిలి వెళ్లిపోతాడు. శివాజీ నిర్మించిన లాలామహల్ లో షాయిస్తాఖాన్ నివాసం ఏర్పాటుచేసుకుని, శివాజీ దాడి నుంచి ముందస్తుజాగ్రత్తగా పూణే నగరమంతా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాట్లు చేసుకుంటాడు. మారువేషంలో వచ్చిన శివాజీ షాయిస్తాఖాన్ గదిలోకి చేరి కత్తితో దాడి చేస్తాడు. గాయపడిన ఖాన్ సైనికుల సహాయంలో ప్రాణాలు దక్కించుని ఔరంగజేబు వద్దకు చేరుతాడు. తిరిగి తన కోటను స్వాధీనం చేసుకున్న శివాజీ సూరత్ నగరం పై దాడి చేసి అపారమైన ధనాన్ని, ఆయుధాలను దోచుకుని తన సైన్యాన్ని బలోపేతం చేసుకునిక్రమంగా మొఘలుల, బీజాపూర్ సుల్తానుల కోటలను ఒక్కొక్కటిగా స్వాధీనం చేసుకుంటాడు. మొఘల్ సర్దార్‌గా ఉండడానికి అంగీకరించి 23కోటలను, నాలుగు లక్షల రూపాయలను చెల్లిస్తాడు. ఔరంగజేబు తన పుట్టినరోజు సందర్భంగా శివాజీని , అతని ఆరేళ్ల కొడుకు శంభాజీని ఆహ్వానించి నిండుసభలో అవమానపరుస్తాడు. మరాఠీల తిరుగుబాటుకు బయపడి శివాజీని హతమర్చకుండా అతిథిగృహంలోనే బందీచేస్తాడు. చాకచాక్యంతో అక్కడినుంచి తప్పించున్న శివాజీ రహస్యంగా తన కార్యకలాపాలు నిర్వహిస్తూ 1674 నాటికీ లక్షమంది సుశిక్షితులైన సైన్యాన్ని, ఆయుధాలను, అశ్వాలను, గుఢాచారి వ్యవస్థను, నౌకావ్యవస్థను ఏర్పాటుచేసుకుంటాడు. శ్రీశైలం వచ్చి అక్కడ భవానీదేవిని ధ్యానిస్తాడు. ఆయన భక్తికి మెచ్చిన దేవి ప్రత్యేక్షమై ఖడ్గాన్ని ప్రసాదిస్తుంది. (ఇప్పటికీ ఆ ఖడ్గం మ్యూజియంలో ఉంది.) మరాఠ సామ్రాజ్యాన్ని విస్తరించాలన్న ఆకాంక్ష, దేవి ఆశీస్సులు ఉన్న ఖడ్గంతో శివాజీ ఎన్నో కోటలను సులువుగా స్వాధీనం చేసుకున్నాడు. కొండ కోట ను స్వాధీనం చేసుకోవడానికి అత్యంత గొప్ప సైనికాధికారిగా పేరు తెచ్చుకున్న తానాజీని పురమాయిస్తాడు శివాజీ. కోట నిర్మాణాన్ని క్షుణ్ణంగాపరిశిలించిన తానాజీ యశ్వంతి అనే ఉడుముకు తాడు కట్టి కొండపైకి విసిరి, ఆ తాడు హాయంతో కోట లోకి ప్రవేశించి కోటను స్వాధీనం చేసుకుంటాడు. అయితే ఈ పోరులో తానాజీ మరణిస్తాడు. కోటను గెలిచాం కాని సింహాన్ని కోల్పోయామని ఆవేదన చెందిన శివాజీ ఆ కోటను సింహఘడ్ గా మార్చాడు. మరాఠాసామ్రాజ్యాన్ని వ్యాపించచేసిన శివాజీకి రాయఘడ్ కోటలో వేదపఠనాల మధ్య క్షత్రియరాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ ఛత్రపతి బిరుదును ప్రదానం చేస్తారు. ఎన్నో కోటలపై దండయాత్రలు చేసిన శివాజీ ఏ మతానికి చెందిన పవిత్రస్థలాలను ధ్వంసం చేయలేదు. మొగలులకు, సుల్తాన్‌లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఆయన కొలువులో అనేకమంది ముస్లింలు ఉండేవారు. సైన్యంలో మూడొంతులు ముస్లింలే. శివాజీకి సర్వసైన్యాధ్యక్షులుగాదౌలత్‌ఖాన్, సిద్ధిక, నావికాదళానికి ఇబ్రహీం ఖాన్, మందుగుండు విభాగానికి అధ్యక్షుడుగా సిద్ది ఇబ్రహీం బాధ్యతలు నిర్వహించేవారు. పరస్త్రీలను మాతృ సమానురాలుగా చూసిన గొప్ప వ్యక్తి శివాజి. గెరిల్లా విధానంలో పోరాటం, కొత్త ఆయుధాలను కనుగొవడం శివాజీ అవలంభించిన యుద్ధవై?పుణఅయాలే. 27 సంవత్సరాల పాటు సుదీర్ఘకాలం అనేక యుద్ధాలు చేస్తూ మూడువందల కోటలను తన ఆధీనంలో ఉంచుకుని, లక్షమంది సైన్యాన్ని తయారు చేసిన శివాజీ కొండలపై సాంకేతిక విలువలతో శత్రుదుర్భేధ్యమైన కోటలను నిర్మించడంలో ప్రపంచఖ్యాతిని సొంతం చేసుకున్నాడు. నాసిక నుంచి మద్రాసు వరకు 1200 కిలోమీటర్ల మధ్య 300 కోటలు నిర్మించాడు.

# ఇది రాజ్యంగ వ్యతిరేక బిల్లు : వై ఎస్ షర్మిల



విజయవాడ ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను హరించడానికే వక్ఫ్ సవరణ బిల్లు. ఇది మైనారిటీలను అణిచివేసే కుట్ర. రాజ్యాంగ వ్యతిరేక బిల్లని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. దేశ వ్యాప్తంగా ముస్లింల మనోభావాలు దెబ్బతీయడమే నియంత మోడీ అజెండా. పార్లమెంట్ ముందుకు సవరణ బిల్లు రావడం అంటే ఈ దేశానికి ఇవ్వాళ బ్లాక్ డే. దేశ చరిత్రలో ఒక మాయని మచ్చగా మిగిలిపోయే ఒక చర్య. ఈ బిల్లు ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా మరొకటి కాదు. వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేయడం కోసమే ఈ పన్నాగామని అన్నారు. దేవుడికి ఇచ్చిన ఆస్తిని కాజేసి మోడీ బినామీలకు, మోడీ దోస్తులకు వక్ఫ్ ఆస్తులను దారాదత్తం చేసే కుట్ర. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ దేశంలో 20 కోట్ల మంది ముస్లింలు ఆందోళనలు చేస్తున్నా. వారి వేదన వినకుండా బిల్లును చట్టసభల్లో ప్రవేశపెట్టడం ప్రజాస్వామ్య విద్రోహ చర్య. వారి ఆవేదనను పరిగణనలోకి తీసుకోకపోవడం మోడీ నియంతృత్వ విధానానికి నిదర్శనం. వక్ఫ్ ఆస్తుల పర్యవేక్షణ కలెక్టర్లకు అప్పగించడం, వక్ఫ్ బోర్డులో అన్యమత సభ్యులను నియమించడం, వక్ఫ్ ఆస్తులు 12 ఏళ్ళుగా ఎవరి అధీనంలో ఉంటే వారివే అనడం, 300 ఏళ్ల క్రితం నాటి ఆస్తులకు ఇప్పుడు డాక్యుమెంట్ లు అడగడం, వక్ఫ్ బోర్డుకి భూములు వితరణ చేయాలంటే 5 ఏళు ఇస్లాం ధర్మాన్ని ఆచరించాలని.. - నిబంధన పెట్టడం అంటే ముస్లింల మనోభావాలను దెబ్బతీసే వ్యతిరేక చర్యలేనని అన్నారు. మైనారిటీల ప్రయోజనాలను దెబ్బతీసే బిల్లుకు టీడీపీ,జనసేన పార్టీలు మద్దతు పలకడం దారుణం. ఇది అత్యంత శోచనీయం. టీడీపీ సెక్యులర్ పార్టీ ముసుగు తొలిగింది. చంద్రబాబు మోసం బయటపడింది. ముస్లింలకు ఇఫ్తార్ విందులు ఇచ్చి, వక్ఫ్ ఆస్తులను కాపాడుతామని హామీలు ఇచ్చి, మరోపక్క పార్లమెంట్ లో సవరణ బిల్లుకు మద్దతు పలకడం పచ్చి మోసం. వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వాలని విప్ జారీచేసిన చంద్రబాబు ఒక ముస్లిం ద్రోహి. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

# కొడాలి నాని బైపాస్ సర్జరీ విజయవంతంగా జరగాలని కాంక్షిస్తూ

## - దేవాలయాల్లో పూజలు,చర్చిల్లో ప్రార్థనలు చేసిన వైకాపా నేతలు,అభిమానులు

హృద్రోగ సమస్యలతో ముంబైలోని ఏషియన్ ఇన్సిట్యూట్ హార్ట్ హాస్పటల్లో బైపాస్ సర్జరీ చేయించుకుంటున్న మాజీ మంత్రి కొడాలి నాని శస్త్ర చికిత్స విజయవంతంగా జరగాలని కాంక్షిస్తూ, గుడివాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కొడాలి నాని అభిమానులు పట్టణంలోని దేవాలయాల్లో పూజలు, చర్చిల్లో ప్రార్థనలు చేశారు. మెయిన్ రోడ్డులోని శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థానం, నీలా మహల్ రోడ్ లోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవాలయంలో పూజలు చేసి నాయకులు ఒక్కో దేవాలయంలో నూటొక్క కొబ్బరికాయలు కొడుతూ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రైల్వే స్టేషన్ రోడ్డులోని ఊావ చర్చిలో నిర్వహించిన ప్రార్థనలో వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, ఎంపీపీ పెయ్యల ఆదాం, వెంపటి సైమన్ తదితర నాయకులు మీడియాతో మాట్లాడారు. శాసనసభ్యుడిగా గుడివాడ ప్రజలకు 20 ఏళ్లుగా కొడాలి నాని ఎన్నో సేవలు అందించారన్నారు. నేడు ప్రియతమ నాయకుడు కొడాలి నానికు హాస్పిటల్లో జరుగుతున్న బైపాస్ సర్జరీ, విజయవంతంగా జరగవాలని కాంక్షిస్తూ ఉదయం మసీదుల్లో ప్రార్థనలు, దేవాలయాల్లో పూజలు, చర్చిలో ప్రార్థనలు చేశామన్నారు. దేవుళ్ళ దీవెనలతో కొడాలి నాని సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకొని, ఆయురారోగ్యాలతో తిరిగి ప్రజా జీవితంలోకి రావాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుకొంకితల ఆంజనేయ ప్రసాద్, దుడ్డు చిన్న, లోయ రాజేష్ , అగస్త్యరాజు కృష్ణమోహన్, మాదాసు వెంకటలక్ష్మి, తోట రాజేష్, రమణ కుమార్, మూడెడ్ల ఉమా, హారిక, గుడ్లవల్లేరు రవి, షేక్ బాజీ, అలీ బేగ్ రమీజా,ఔ.ఎ.మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పామర్తి రామ్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా జాప్యానికి జగనే కారణం: మంత్రి నిమ్మల రామానాయుడు



విజయవాడవిజయవాడ క్యాంపు కార్యాలయం లో హంద్రీనీవా ప్రాజెక్టు పనుల పురోగతిపై మంత్రి నిమ్మల రామానాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ సిఈలు, ఎస్ఈలు, ఈఈలు మరియు ఏజెన్సీల ప్రతినిధులు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలకు జీవనాడి అయిన హంద్రీ నీవా ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ?ఏడాది బడ్జెట్లో అత్యధికంగా హంద్రీనీవాకు రూ. 3243 కోట్లు చంద్రబాబు కేటాయించారు. హంద్రీనీవా పాపానికి, జాప్యానికి రాయలసీమ బిడ్డననే చెప్పుకునే జగనే కారణం. 2014 -19 టీడీపీ పాలనలో హంద్రీనీవాకు 4000 కోట్లు ఖర్చు పెడితే వైసీపీ పాలనలో కేవలం రూ. 500 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. గత ప్రభుత్వం హంద్రీనీవ కరెంటు బిల్లులు కూడా చెల్లించకుండా బకాయిలు పెట్టిందని అన్నారు

# ఆదోని లో అమరావతి ఎగ్జిబిషన్ ప్రారంభించిన వెల్లాల లలితమ్మ

ఆదోనిపట్టణములో మొట్టమొదటి సారిగా రోబోటిక్ టెక్నాలజీ తో ఏర్పాటు చేసిన అమరావతి రోబోటిక్ ఎగ్జిబిషన్ను ఆదోని 35వ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి రోబోటిక్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అలాగే అమరావతి ఎగ్జిబిషన్ రాబోయే వేసవి సెలవులలో పిల్లలకు పెద్దలకు మంచి వినోదాన్ని అందించేందుకు వివిధ రకాలైన జాయింట్ వీల్, కొలంబస్, బ్రేక్ డాన్స్, డ్రాగన్ ట్రైన్ మొదలైన వినోదాత్మక మిషనరీతో పాటుగా చాలా సరసమైన ధరలకు పిల్లలకు ఆటవస్తువులు, మహిళలకు గృహోపకరణాలు ఆదోని ప్రజలకు అందుబాటులో ఉంచినందుకు ఎగ్జిబిషన్ నిర్వాహకులు సురేష్, గోపాల్, రమేష్ గార్లకు ధన్యవాదములు తెలుపుతున్నానని లలితమ్మ అన్నారు. కాబట్టి వేసవి సెలవులలో ఆదోని ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని పట్టణ ప్రజలకు కౌన్సిలర్ లలితమ్మ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో బిజెపి సౌత్ అధ్యక్షుడు మహబూబ్ బాషా, బిజెపి సీనియర్ నాయకుడు మునిస్వామి,నబిసాబ్,ఉరుకుందప్ప, శ్రీరాములు,ఈరన్న, నాగేష్, మహేష్ నాయక్, ప్రదీప్ మొదలైన వారందరూ పాల్గొన్నారు.

# మునిసిపల్ కార్మికుల నిరసన

విశాఖపట్నంమున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ విశాఖ జీవిఎంసీ గాంధీ విగ్రహం వద్ద భారీ ధర్నాకు దిగారు. సిఐటియూ రాష్ట్రకమిటీ నిర్ణ యం మేరకు రోడెక్కిన కార్మికు లు ... తక్షణమే సమస్యలపై ప్రభు త్వం స్పందించాలని డిమాండ్ చేశారు. రైల్వే డిఆర్ఎం ఆఫ2స్ నుంచి గాంధీ విగ్రహం వరకు జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆద్వర్యంలో మున్సిపల్ కార్మికుల ర్యాలీ, మహాధర్నాకు దిగారు. ఈదర్నాకు ముఖ్య అతిథిగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు హాజరయారు. గత ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చెసి కార్మికులకు న్యాయం చెయాలని డిమాండ్ చేశారు...

### దివాన్ చెరువు లో ఎద్దు వీరంగం

రాజానగరంతూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం దివాన్ చెరువులో ఎద్దు హల్ చల్ చేసింది. రోడ్లపై వెళుతున్న పలువురిని గాయపరిచింది. ఎద్దు మనుషులపై దాడి దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. ఘటనతో స్థానికులు భయాందోళనకు గురవతున్నారు. పురవీధుల్లో ఎద్దు రంకెలు వేస్తూ సంచరిస్తూ ఉండడంతో పరుగురులు తీసారు. దివాన్ చెరువు పంచాయతీ అధికారులు, ఉన్నత అధికారులు స్పందించి వెంటనే ఎద్దును పట్టుకోవాలంటూ స్థానికులు డిమాండ్ చేసారు.

ఇయ్యాల తెలంగాణ



# స్పోర్ట్స్ న్యూస్

## ముంబైని వదిలేసిన యశస్వి జైస్వాల్.. కొత్త జట్టుతో దేశవాళీ క్రికెట్



ముంబై: దేశవాళీ క్రికెట్‌లో కొత్త జట్టుతో యశస్వి జైస్వాల్ ఆడనున్నాడు. 2024-2025 సీజన్‌లో ముంబై జట్టు తరపున జైస్వాల్ ఆడిన విషయం తెలిసిందే. ఇటీవల ముగిసిన రంజీ ట్రోఫీ టోర్నీలో ముంబై తరపున జైస్వాల్ ప్రాతినిధ్యం వహించాడు. అయితే తన కెరీర్‌లో భారీ మార్పు చేసుకున్నాడతను. అండర్-19 క్రికెట్ ఆడుతున్న నాటి నుంచి ముంబై తరపున ఆడిన ఆ టీమిండియా ఓపెనర్ ఇప్పుడు దేశవాళీ క్రికెట్‌లో గోవా తరపున ఆడేందుకు డిసైడ్ అయ్యాడు. వచ్చే సీజన్ నుంచి అతను గోవా తరపున ఆడనున్నాడు. దీని కోసం అతను ముంబై క్రికెట్ అసోసియేషన్ నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. స్టేట్ క్రికెట్‌ను మార్చుకోనున్నట్లు అతను తెలిపాడు. ఇటీవల ముంబై ప్లేయర్లు అర్జున్ టెండూల్కర్, సిద్దేశ్ లాడ్‌లు.. స్వరాష్ట్రాన్ని వీడి గోవా తరపున రంజీలో ఆడిన విషయం తెలిసిందే.ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని నుంచి తిరిగి వచ్చిన తర్వాత జైస్వాల్ దేశవాళీ క్రికెట్‌లో ముంబై తరపున రంజీలో ఆడాడు. టీమిండియా ప్లేయర్లు కచ్చితంగా దేశవాళీ టోర్నీల్లో ఆడాలని బీసీసీఐ నిబంధన పెట్టిన విషయం తెలిసిందే. దీంతో రంజీ ట్రోఫీలో జైస్వాల్‌తో పాటు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా ఆడారు.ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున జైస్వాల్ ఆడుతున్నాడు. కానీ ఇప్పటి వరకు అతను పెద్దగా స్కోర్ చేయలేదు. మూడు మ్యాచుల్లో అతను కేవలం 34 రన్స్ మాత్రమే చేశాడు. అత్యధిక స్కోరు 29 మాత్రమే. కొత్తగా వచ్చిన పవర్‌ప్లే రూల్స్‌తో జైస్వాల్ సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గత 18 ఇన్నింగ్స్‌లో అతను 8 సార్లు మొదటి మూడు ఓవర్లలోనే ఔటయ్యాడు. 2024 సీజన్‌లో జైస్వాల్ 31 సగటుతో 435 రన్స్ స్కోర్ చేశాడు. దాంట్లో ఓ సెంచరీ, ఫిఫ్టీ ఉన్నాయి. గత రెండు సీజన్ల నుంచి జైస్వాల్ అటాకింగ్ ఆట తీరు 70 శాతం తగ్గినట్లు అంచనా వేశారు.

## పాయింట్ల పట్టికలో రెండోస్థానానికి దూసుకెళ్లిన పంజాబ్ కింగ్స్..! ఎనిమిదో ప్లేస్‌కి దిగజారిన సన్‌రైజర్స్..!




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఎఖఐ) 2025 సీజన్ కొనసాగుతున్నది. ఇప్పటి వరకు 13 మ్యాచులు పూర్తయ్యాయి. ఇందులో పలు జట్లు మూడేసి చొప్పున మ్యాచులు ఆటగా.. మరికొన్ని జట్లు రెండేసి మ్యాచులు ఆడాయి. 18వ సీజన్‌లో పాయింట్ల పట్టికలో బెంగళూరు రాయల్ చాలెంజర్స్ అగ్రస్థానంలో కొనసాగుతున్నది. కొత్త కెప్టెన్‌తో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ ఆడిన రెండు మ్యాచుల్లోనూ విజయం సాధించి.. పాయింట్ల పట్టికలో రెండోస్థానానికి చేరుకుంది. మంగళవారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో విజయంతో నాలుగు పాయింట్లు సాధించి పాయింట్స్ టేబుల్‌లో రెండోస్థానానికి చేరింది. ఇక డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ మూడు మ్యాచుల్లో రెండు ఓటములు, ఒక విజయంతో అట్టడుగుకు చేరింది.ఐపీఎల్‌లో భాగంగా లక్నోలోని ఎకానా స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడిపోయింది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన పంజాబ్ 16.2 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసి మ్యాచ్‌ని గెలిచింది. ఐపీఎల్‌లో పంజాబ్ నాలుగోసారి తొలి రెండు మ్యాచుల్లో విజయం సాధించడం విశేషం. అంతకు ముందు 2014, 2017, 2023 సీజన్లలో మాత్రమే తొలి రెండు మ్యాచుల్లో విజయం సాధించింది.ఇక రాయల్ చాలెంజర్స్ బెంగళూరు పాయింట్ల పట్టికలో తొలి స్థానంలో ఉన్నది. ఇక ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు మూడోస్థానంలో ఉన్నది. అయితే, రెండు జట్లు ఆడిన రెండు మ్యాచుల్లోనూ విజయం సాధించాయి. ఆయా జట్ల ఖాతాల్లో రెండేసి పాయింట్లు ఉండగా.. మెరుగైన రన్ రేట్ కారణంగా ఆర్‌సీబీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్నది. ఆర్‌సీబీ ఖాతాలో నాలుగు పాయింట్లతో పాటు +2.266 రన్ రేట్‌ను కలిగి ఉంది. ఇక ఢిల్లీ నాలుగు పాయింట్లతో పాటు +1.320 రన్ రేట్ ఉన్నది. పంజాబ్ జట్టు ఖాతాలో నాలుగు పాయింట్లతో పాటు +1.485 రన్ రేట్‌తో రెండోస్థానంలో ఉన్నది. ఇక గుజరాత్ నాలుగు, ముంబయి ఇండియన్స్ ఐదు, లక్నో సూపర్ జెయింట్స్ ఆరు, ఎస్ఆర్‌హెచ్ ఎనిమిదో స్థానంలో ఉన్నది. అయితే, ఐపీఎల్‌లో తొలి రౌండ్ ముగిసే వరకు పాయింట్ల పట్టికలో అగ్రస్థానం కొనసాగిన హైదరాబాద్ రెండు మ్యాచుల్లో ఓటమి కారణంగా ఎనిమిదో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం ఎస్ఆర్‌హెచ్ ఖాతాలో కేవలం 2 పాయింట్లు ఉండగా.. -1.112 రన్ రేట్ ఉన్నది. ఇక రాజస్థాన్ రాయల్స్ తొమ్మిది, కేకేఆర్ పదో స్థానంలో నిలిచాయి.ఐపీఎల్‌లో మంగళవారం వరకు జరిగిన మ్యాచుల తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ బ్యాట్స్‌మన్ నికోలస్ పూరన్ ఆరెంజ్ క్యాప్ రేసులో ముందంజలో ఉన్నాడు. పూరన్ మూడు మ్యాచుల్లో 219.76 స్ట్రయిక్ రేట్‌తో 189 పరుగులు చేశాడు. ఇప్పటి వరకు 17 ఫోర్లు, 15 సిక్సర్లు బాదాడు. అత్యధిక వ్యక్తిగత స్కోరు 75 పరుగులు. ఇక ఆ తర్వాతి స్థానంలో పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ ఉన్నాడు. రెండు మ్యాచ్‌ల్లో 149 పరుగులు చేశాడు. అత్యధిక స్కోరు 97 నాటౌట్. చెన్నై సూపర్ కింగ్స్ స్పిన్నర్ నూర్ అహ్మద్ ప్రస్తుతం పర్పుల్ క్యాప్ రేసులో ముందున్నాడు. ఇప్పటివరకు మూడు మ్యాచ్‌ల్లో తొమ్మిది వికెట్లు పడగొట్టాడు. రెండవ స్థానంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఉన్నాడు. రెండు మ్యాచ్‌ల్లో ఎనిమిది వికెట్లు తీశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో స్టార్క్ ఐదు వికెట్లు తీసిన విషయం తెలిసిందే. అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో రెండోస్థానానికి చేరుకున్నాడు.

## సీన్ రిపీట్.. లక్నో ఓనర్‌పై నెటిజన్లు ఫైర్



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా సొంత మైదానంలో కింగ్స్ పంజాబ్ జట్టు చేతిలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు పరాజయం పాలైంది. అయితే ఈ మ్యాచ్ తర్వాత లక్నో ఓనర్ సంజీవ్‌కు,కెప్టెన్ రిషబ్ పంత్‌కి మధ్య సంభాషణ జరిగింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఈసారి ఐపీఎల్ వేలంలో పంత్‌ను రూ.27 కోట్లు పెట్టి లక్నో ఫ్రాంచైజీ దక్కించుకుంది. కానీ.. పంత్ ఆశించిన స్థాయిలో ప్రదర్శన చేయడం లేదు.దీంతో 2024లో జరిగిన సీనే మళ్లీ రిపీట్ అయిందని నెటిజన్లు కామెంట్ చేస్తారు. గత సీజన్‌లో లక్నో కెప్టెన్‌గా ఉన్న కెఎల్ రాహుల్‌పై కూడా ఇలానే విరుచుకుపడ్డారు. అయితే ఇప్పుడు పంత్ విషయంలో ఇలాగే గొడవ చేయడంతో నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'క్రికెట్ అలా ఆడాలో ఆటగాళ్లు, కోచ్ చూసుకుంటారు. యజమాని జోక్యం చేసుకోవడం సరికాదు', 'ఇలాంటి యజమానిని ఎక్కడ చూడలేదు' అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## ఐపీఎల్ మ్యాచ్‌లో లెటర్ రైటింగ్ సంకేతం.. లక్నో బౌలర్‌కు ఫైన్ విధించిన బీసీసీఐ



లక్నో: ఐపీఎల్‌లో లక్నోతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ 8 వికెట్ల తేడాతో నెగ్గింది. అయితే ఆ మ్యాచ్‌లో అనుచితంగా ప్రవర్తించిన లక్నో సూపర్ గెయింట్స్ బౌలర్ దిగ్వేశ్ సింగ్ రాతీ .. బీసీసీఐ జరిమానా విధించింది. మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించింది. ఓ డీమెరిట్ పాయింట్ కూడా జోడించారు. పంజాబ్ కింగ్స్ బ్యాటర్ ప్రియాన్ష్ ఆర్యను ఔట్ చేసిన తర్వాత .. అతని వద్దకు వెళ్లి లెటర్ రైటింగ్ సంకేతం చేస్తూ బ్యాటర్‌ను అవమానించాడు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు రాతీకి జరిమానా విధిస్తున్నట్లు బీసీసీఐ తెలిపింది.ఏకనా స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో లక్నో ఫస్ట్ బ్యాటింగ్ చేసి నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 171 రన్స్ చేసింది. ఆ తర్వాత ఆ టార్గెట్‌ను మరో 22 బంతులు మిగిలి ఉండగానే పంజాబ్ అందుకున్నది. కేవలం రెండు వికెట్లు మాత్రమే ఆ జట్టు కోల్పోయింది. పంజాబ్ జట్టులో ప్రభ్‌సిమ్రన్ సింగ్ 69, శ్రేయాస్ 52, వదేరా 43 రన్స్ చేశారు. ఐపీఎల్‌లోని ఆర్టికల్ 2.5 కింద లెవల్ 1 రూల్‌ను ఉల్లంఘించినట్లు లక్నో బౌలర్ దిగ్వేశ్ అంగీకరించాడు. మ్యాచ్ రిఫరీ విధించిన ఫీజును అతను ఆమోదించాడు. మ్యాచ్ రిఫరీ తీసుకున్న నిర్ణయమే ఫైనల్ అని ఐపీఎల్ మీడియా అడ్వైజరీ ఓ ప్రకటనలో తెలిపింది.ఇన్నింగ్స్ మూడవ ఓవర్‌లో షార్ట్ బంతిని పుల్ షాట్ ఆడబోయిన ఆర్యా క్యాచ్ అవుట్ అయ్యాడు. టాప్ హెడ్జ్ తీసుకున్న ఆ బంతిని .. మిడాన్ నుంచి వచ్చి శార్దూల్ అందుకున్నాడు. 9 బంతుల్లో 8 రన్స్ చేసి ఔటైన తర్వాత పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో.. ఆర్యా వద్దకు లెటర్ రాస్తున్నట్లు సంకేతం చేశాడు. గతంలో ఇద్దరూ ఢిల్లీ టీ20 లీగ్‌లో ఒకే జట్టు తరపున ఆడారు. అయితే దిగ్వేశ్ చేసిన సంకేతాన్ని.. వెస్టిండీస్ పేసర్ కిస్రిక్ విలియమ్స్ చేసిన నోట్‌బుక్ సంకేతంతో పోల్చారు. 2019 సిరీస్‌లో కోహ్లీని ఔట్ చేసిన సమయంలో కిస్రిక్ ఇలాగే సంకేతం ఇచ్చాడు.

## 'జస్ట్ మిస్ అంటూ..' బాబర్ ఆజాంపై మళ్లీ ట్రోలింగ్..

న్యూజిలాండ్ దేశంలో పర్యటిస్తున్న పాకిస్థాన్.. అక్కడ అత్యంత చెత్త ప్రదర్శన చేస్తోంది. ఇప్పటికే ఐదు టి-20ల సిరీస్‌లో కేవలం ఒక్క మ్యాచ్‌లోనే పాక్ జట్టు విజయం సాధించగా.. తాజాగా వన్డేల్లో కూడా పాకిస్థాన్ కివీస్ ఆట ముందు తేలిపోయింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా జరిగిన రెండు మ్యాచ్‌లలోనూ పాక్ ఓటమిపాలైంది. ఈ క్రమంలో జట్టుపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. పాకిస్థాన్ క్రికెట్ కెరీర్‌లోనే ఇంత చెత్త ప్రదర్శన లేదని అభిమానులు ట్రోల్ చేస్తున్నారు. అయితే టి-20 సిరీస్ చేజారడంపై కొందరు మాజీలు పాక్ యువ టీంని ట్రోల్ చేశారు. మరి ఇప్పుడు వన్డే సిరీస్ పోయినందుకు సీనియర్లను ఎందుకు అనడం లేదని అభిమానులు ప్రశ్నిస్తున్నారు.ముఖ్యంగా జట్టు సీనియర్ ఆటగాడు బాబర్ ఆజాం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొదటి వన్డేలో 78 పరుగులు చేసిన బాబర్, రెండో వన్డేలో మాత్రం కేవలం 1 పరుగు మాత్రమే చేశాడు. దీంతో 'సెంచరీ జస్ట్‌లో మిస్ అయింది.. ఇంకా కావాల్సింది.. 99 పరుగులు మాత్రమే' అంటూ బాబర్‌ని ట్రోల్ చేస్తున్నారు ఫ్యాన్స్. రెండో వన్డేలో అష్రఫ్ (73), నజీమ్ (51) అర్థ శతకాలు చేశారు కాబట్టే పాకిస్థాన్ 200 పరుగులు అయినా చేసిందని.. లేకుంటే పరమ చెత్త స్కోర్‌కి అలౌట్ అయ్యేదని అభిమానులు మండిపడుతున్నారు. కనీసం మూడో వన్డేలో అయినా.. కాస్త మంచి ప్రదర్శన చేసి గౌరవం కాపాడుకోవాలని సలహాలు ఇస్తున్నారు.



## గిల్, పంత్ కాదు.. రోహిత్ తర్వాత టీమిండియా కెప్టెన్ అతనే!

టీమిండియా స్టార్ బ్యాటర్, పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ దుమ్మురేపుతున్నాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫామ్‌ను కొనసాగిస్తూ ఐపీఎల్ 2025 సీజన్‌లో తనదైన బ్యాటింగ్‌తో చెలరేగుతున్నాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 97 పరుగులతో అజేయంగా నిలిచిన శ్రేయస్ అయ్యర్.. లక్నో సూపర్ జెయింట్స్‌తో మంగళవారం జరిగిన రెండో మ్యాచ్‌లోనూ (52 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు.ఈ రెండు మ్యాచ్‌ల్లో పంజాబ్ కింగ్స్ భారీ విజయాలందుకొని పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో నిలిచింది. బ్యాటర్‌గానే కాకుండా కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ ఆకట్టుకుంటున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌లో కలిపి గత 10 ఇన్నింగ్స్‌ల్లో అయ్యర్.. వరుసగా 59, 44, 76, 15, 56, 79, 45, 47×, 52×లతో మొత్తం 556 పరుగులు చేశాడు. ఇందులో 6 హాఫ్ సెంచరీలు ఉండటం విశేషం. ఒకే ఒక్క మ్యాచ్‌లో మాత్రం 15 పరుగులతో విఫలమయ్యాడు.శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ ప్రదర్శనపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. అయ్యర్ బ్యాటింగ్ అద్భుతంగా ఉందని నెటిజన్లు కొనియాడుతున్నారు. అతను ఇదే జోరును కొనసాగిస్తే.. రోహిత్ శర్మ తర్వాత టీమిండియా కెప్టెన్సీ బాధ్యతలు అందుకుంటాడని, మూడు ఫార్మాట్లలో టీమిండియాను ఏలుతాడని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్ కంటే శ్రేయస్ అయ్యర్ ఎంతో ప్రతిభ కలిగిన ఆటగాడని కొనియాడుతున్నారు. సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ డేల్ స్టెయిన్ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.కెరీర్‌లో ఎదురైన ఒడిదొడుకుల నుంచి అతను పుంజుకున్న విధానం ప్రతీ ఆటగాడికి స్ఫూర్తిదాయకమని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.



గాయాలతో సతమతమైన శ్రేయస్ అయ్యర్.. బీసీసీఐ ఆగ్రహానికి గురై భారత జట్టులో చోటుతో పాటు సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కోల్పోయాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో కేకేఆర్‌ను విజేతగా నిలబెట్టినా అతనికి అంతగా పేరు రాలేదు. దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించి సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించిన శ్రేయస్ అయ్యర్.. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌కు ఎంపికయ్యాడు.ఈ సిరీస్‌లోనూ అనూహ్యంగా.. చివరి నిమిషంలో తుది జట్టులో చోటు దక్కించుకున్నాడు. విరాట్ కోహ్లీ మోకాలి నొప్పితో బాధపడటంతో అతని స్థానంలో తొలి వన్డే ఆడిన అయ్యర్.. హాఫ్ సెంచరీతో జట్టును గెలిపించి తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. ఆ సిరీస్‌లో నిలకడగా రాణించి.. ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులోనూ కొనసాగాడు. అక్కడ కూడా అసాధారణ ప్రదర్శన చేసి భారత్ విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. టీమిండియా తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇప్పుడు ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ అదే జోరు కొనసాగిస్తున్నాడు.



# సినిమా



## కలర్ఫుల్ గ్లామర్ తో అనసూయ హీటెక్కించే లుక్స్



టెలివిజన్ యాంకర్ గా కెరీర్ స్టార్ట్ చేసి, ‘రంగస్థలం’లో రంగమ్మత్తగా తెలుగు ప్రేక్షకుల మనసు దోచిన అనసూయ భరద్వాజ ఇప్పుడు వెబ్ సిరీస్‌ల నుంచి పెద్ద సినిమాల వరకూ తనదైన ముద్ర వేసుకుంటోంది. బుల్లితెరపై ఎప్పటికప్పుడు ట్రెండింగ్ లుక్స్‌తో ఆకట్టుకుంటూ, సోషల్ మీడియాలో ఓ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్‌ను కాపాడుకుంటోంది. తాజాగా స్టార్ మా ఛానెల్‌లో ప్రారంభమైన ‘కిరాక్ బాయ్స్ ఖిలాడీ గాల్స్ 2’ షోలో ఆమె స్టైలిష్ హోస్టింగ్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ ప్రోమోకి సంబంధించిన ఫోటోషూట్‌లో అనసూయ వేసిన డ్రెస్సింగ్ స్టైల్ ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్ అవుతోంది. పింక్ వెల్వెట్ టాప్‌తో కలర్‌ఫుల్ సీక్విన్స్ స్కర్ట్ వేసుకుని కెమెరాకు ఇచ్చిన పోజులు ఒక ఫ్యాషన్ మ్యాగజైన్ కవర్‌కి తగ్గట్టే కనిపిస్తున్నాయి. టైగర్ స్ట్రైప్స్‌లా ఉండే కాంబినేషన్ కలర్స్ ఆమె లుక్‌కి మరింత స్టైలిష్ టచ్ ఇచ్చాయి. స్కర్ట్‌లోని లెగ్స్ అందాలను మరింత గ్లామరస్‌గా మార్చింది. పింక్ షేడ్స్‌తో చేసిన మెటాలిక్ ఐలైనర్, గ్లాసీ లిప్‌స్టిక్‌తో అనసూయ ఫేస్ ఎక్స్‌ప్రెషన్స్ మరింత ఎఫెక్టివ్‌గా కనిపించాయి.చూశారా? వివిధ కోణాల్లో తీసిన ఫోటోలు ఆమె స్టైలింగ్ టాలెంట్‌కు నిదర్శనంగా నిలుస్తున్నాయి. పింక్, ఎల్లో, బ్లూ, బ్లాక్ కలర్స్ మిక్స్ చేసిన డిజైనర్ అవుట్‌ఫిట్ హాలీవుడ్ స్టైల్‌లో ఉండగా, వాటికి మ్యాచింగ్‌గా ఎల్లో హీల్స్ వేసుకుంది. వెన్నెలలో మెరిసేలా డిజైన్ చేసిన ఈ డ్రెస్‌తో అనసూయ ఫోటోషూట్ ఎక్కడ చూసినా క్లిక్ అవుతుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన వెంటనే నెటిజన్ల నుంచి కామెంట్ల వర్షం కురుస్తోంది. కేవలం డ్రెస్‌తోనే కాదు, అనసూయ సెల్ఫ్ కాన్ఫిడెన్స్, కెమెరా ముందున్న హావభావాలు ఆమె ఫోటోషూట్‌కు ప్రాణం పోసాయి. ఎక్కడ చూసినా స్క్రీన్ మీద డిఫరెంట్‌గా కనిపించాలనే ఆలోచనతోనే ఇలా ట్రై చేస్తున్నానని అనసూయ చెబుతోంది. ‘కిరాక్ బాయ్స్ ఖిలాడీ గాల్స్ 2’ లాంటి యూత్ షోలలో ఇలా స్టైలిష్ లుక్స్‌లో రావడం వల్లే ఆడియెన్స్ కనెక్ట్ అవుతున్నారని భావిస్తున్నారు.




## శర్వా ముంబై పర్యటన వెనుక కారణమిదే



: టాలీవుడ్ లో సినిమా సినిమాకీ ఏదొక కొత్తదనాన్ని ట్రై చేస్తూ ఆడియన్స్ ను మెప్పించాలని చూసే హీరోల్లో శర్వానంద్ కూడా ఒకరు. తన నటనతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటూ పక్కింటి అబ్బాయి ముద్ర వేసుకున్న శర్వానంద్ చేతిలో పలు ప్రాజెక్టులున్నాయి. ప్రస్తుతం అభిలాష్ రెడ్డి దర్శత్వంలో మాళవిక నాయర్ హీరోయిన్ గా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో ఓ సినిమా చేస్తున్నాడు శర్వానంద్.రామ్ అబ్బరాజు దర్శకత్వంలో నారీ నారీ నడుమ మురారి అనే సినిమాను కూడా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ రెండు సినిమాలు కాకుండా శర్వానంద్ సంపత్ నంది దర్శకత్వంలో ఓ సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం అందరికీ తెలుసు. సంపత్ నందితో కలిసి శర్వానంద్ తన 38వ సినిమాను చేయబోతున్నాడు. ఈ మూవీ కోసం శర్వా సాలిడ్ మేకోవర్ చేయబోతున్నట్టు తెలుస్తోంది. సంపత్ నంది తన సినిమాలోని హీరోలను ఎప్పుడూ చాలా కొత్తగా ప్రెజెంట్ చేస్తాడనే విషయం తెలిసిందే. కెరీర్లో ఇంతకు ముందెన్నడూ చూపించని విధంగా ఆయా హీరోలను సంపత్ తన సినిమాల్లో చూపిస్తాడు. అన్ని సినిమాల్లో లాగానే సంపత్ ఈ సినిమాలో కూడా తన హీరోని కొత్తగా చూపించనున్నాడు. ఈ సినిమా కథ కూడా 1960 నాటి కథ కావడంతో శర్వా ను ఆ లుక్స్ లో చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దాని కోసమే శర్వానంద్ ప్రస్తుతం ముంబైలో ఉన్నాడని, అతని లుక్, మేకోవర్ పై ప్రముఖ స్టైలిస్టులు వర్క్ చేస్తున్నట్టు తెలుస్తోంది. దీని కోసం హకీమ్ ఆలిమ్, రషీద్ పట్టణం లాంటి ప్రముఖుల సాయంతో ప్రస్తుతం శర్వానంద్ సంపత్ నంది మూవీ కోసం మేకోవర్ అవుతున్నాడని, త్వరలోనే వారు ఈ సినిమాకు సరిపోయే లుక్ లో శర్వానంద్ ను రెడీ చేయనున్నారని తెలుస్తోంది. శర్వా38ను కెకె రాధామోహన్ భారీ బడ్జెట్ తో రూపొందించనుండగా, ఉగాది సందర్భంగా రేపు ఈ సినిమా నుంచి ఏదొక అప్డేట్ వచ్చే ఛాన్సుంది.

## చైతూ కొత్త ఫుడ్ వెంచర్.. పిక్స్ చూశారా?



టాలీవుడ్ యంగ్ నాగచైతన్య.. సినిమాలు కాకుండా ఫుడ్ బిజినెస్ లోకి ఇప్పటికే ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. రెండేళ్ల క్రితం షోయూ పేరుతో క్లౌడ్ కిచెన్ రెస్టారెంట్ స్టార్ట్ చేయగా.. సక్సెస్ ఫుల్ గా నడుస్తోంది. ఇప్పుడు ఫుడ్ బిజినెస్ లో చైతూ ఇంకో అడుగు ముందుకేశారు. స్కుజి పేరుతో కొత్త ఫుడ్ బిజినెస్ స్టార్ట్ చేశారు. ఆ విషయాన్ని ఆయన అనౌన్స్ చేశారు. రెస్టారెంట్ కిచెన్ తోపాటు అక్కడ రెడీ అవుతున్న ఫుడ్ ఐటమ్స్ పిక్స్ ను షేర్ చేశారు. ఆ తర్వాత సుదీర్ఘ నోట్ రాసుకొచ్చారు. వరల్డ్ వైడ్ గా ఉన్న అద్భుతమైన తినుబండారాల నుండి ఆహారాన్ని, రుచులను శాంపిల్ గా పరిచయం చేయడానికి ఇన్నాళ్లకు సమయం కుదిరిందని తెలిపారు. “ఇప్పటికే ఉత్సాహంతో షోయూని స్టార్ట్ చేశాను. దాని ద్వారా మాకు లభించిన ప్రేమ, అద్భుతమైన కొత్త భాగస్వాములతో మీ ముందుకు తీసుకురావడానికి ఇప్పుడు నన్ను ప్రేరేపించిందని అనౌన్స్ చేస్తున్నారు. మేం సంప్రదాయ వంటకాలను తయారు చేస్తాం. మా మెనూతో ఉల్లాసభరితమైన మార్గాలను కనుగొంటామని హామీ ఇస్తున్నాం” అంటూ రాసుకొచ్చారు చైతూ. స్కుజి రెస్టారెంట్ ను అంతా ఆనందిస్తారని, ఆస్వాదిస్తారని ప్రతి విషయంలో తమ ప్రేమను గుర్తిస్తారని ఆశిస్తున్నట్లు నాగ చైతన్య తెలిపారు. దీంతో ఇప్పుడు ఆయన పోస్ట్ వైరల్ గా మారింది. అటు సినీ సెలబ్రిటీలు, ఫ్యాన్స్, మూవీ లవర్స్ అంతా బెస్ట్ విషెస్ చెబుతున్నారు. ఇంకా ఎత్తుకు ఎదగాలని కోరుకుంటున్నట్లు పోస్టులు పెడుతున్నారు. ఇక చైతూ సినిమాల విషయానికొస్తే.. రీసెంట్ గా తండేల్ మూవీతో వచ్చి మంచి హిట్ అందుకున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన కొందరు మత్స్యకారుల జీవితంలో జరిగిన ఘటనల ఆధారంగా చేసుకుని తెరకెక్కించిన ఆ మూవీ బిగ్ రెస్పాన్స్ అందుకుంది. దీంతో చైతూ ఇప్పుడు సక్సెస్ జోష్ లో ఉన్నారు. అదే సమయంలో ఇప్పుడు రెస్టారెంట్ ను స్టార్ట్ చేశారు. అయితే తండేల్ మూవీ తర్వాత విరూపాక్ష ఫేమ్ కార్తీక్ దండుతో వర్క్ చేస్తున్నారు చైతూ. మిస్టరీ హార్రర్ థ్రిల్లర్ గా తెరకెక్కనున్న ఆ సినిమాను బీవీఎస్ ఎన్ ప్రసాద్ బ్యానర్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మించనున్నాయి. సుకుమార్ స్క్రీన్ ప్లే కూడా అందిస్తారని టాక్ వినిపిస్తోంది. మరి ఆ మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందో వేచి చూడాలి.

## కామెడీ డైరెక్టర్ అలాంటి జానర్‌ను హ్యాండిల్ చేయగలడా

హిట్టూ ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస పెట్టి సినిమాలు చేస్తూ ఆడియన్స్ ను అలరిస్తుంటాడు మాస్ మహారాజా రవితేజ. కరోనా తర్వాత రవితేజ నుంచి ఏకంగా తొమ్మిది సినిమాలు రిలీజయ్యాయంటే రవితేజ ఎంత స్పీడ్ గా ఉన్నాడో అర్థం చేసుకోవచ్చు. గతేడాది ఈగల్, మిస్టర్ బచ్చన్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు రవితేజ. ఆ రెండు సినిమాలు రవితేజకు చేదు అనుభవాన్నే మిగిల్చాయి. ఇంకా చెప్పాలంటే ధమాకా సినిమా తర్వాత రవితేజ కు హీరోగా మరో హిట్ లేదు. ప్రస్తుతం సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో నాగవంశీ నిర్మాణంలో రవితేజ మాస్ జాతర అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. భాను భోగవరపు దర్శకత్వంలో తెరెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ దాదాపు ఆఖరి స్థితికి చేరుకుంది. త్వరలోనే ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు నిర్మాత నాగవంశీ ప్లాన్ చేస్తున్నాడు. ఇదిలా ఉంటే మాస్ జాతర తర్వాత రవితేజ రెండు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. అందులో ఒకటి కిషోర్ తిరుమల దర్శకత్వంలో వస్తున్న సినిమా కాగా, మరొకటి మ్యాడ్ ఫేమ్ కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో వస్తున్న సినిమా. అయితే ఇప్పుడు కళ్యాణ్ శంకర్– రవితేజ ప్రాజెక్టుకు సంబంధించిన ఓ అప్డేట్ బయటికొచ్చింది. మ్యాడ్ సినిమా చేస్తున్న టైమ్ లోనే కళ్యాణ్ శంకర్ తన బ్యానర్ లో మూడు సినిమాలు చేసేలా నాగవంశీ అగ్రిమెంట్ చేసుకున్నారని, ఈ నేపథ్యంలోనే మాస్ జాతర టైమ్ లో కళ్యాణ్ తో రవితేజకు కథ చెప్పించి ఆ ప్రాజెక్టును ఓకే చేయించారని సమాచారం. ఇదిలా ఉంటే రవితేజతో కళ్యాణ్ శంకర్ చేయబోయే సినిమా గురించి రీసెంట్ గా మ్యాడ్ స్క్వేర్ ప్రమోషన్స్ లో నాగవంశీ అప్డేట్ ఇచ్చారు. సూపర్ హీరో జానర్ లో సోషియో ఫాంటసీ డ్రామాగా ఈ సినిమా ఉండబోతుందని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు నాగవంశీ. ఈ విషయం బయటికి వచ్చిన దగ్గర్నుంచి రవితేజ ఫ్యాన్స్ ఓ వైపు సంతోషపడుతున్నప్పటికీ, మరోవైపు టెన్షన్ పడుతున్నారు. ఇప్పటివరకు కేవలం కామెడీ ఎంటర్టైనర్లు మాత్రమే తీసిన కళ్యాణ్ శంకర్, రవితేజ లాంటి మాస్ హీరోని అది కూడా సూపర్ హీరో జానర్ లో సోషియో ఫాంటసీ డ్రామాను ఏ మేరకు హ్యాండిల్ చేయగలడని అనుమానాలు వ్యక్తం చేస్తుంటే, మరికొంత మంది ఫ్యాన్స్ మాత్రం ఈ ప్రాజెక్టు వెనుక నాగ వంశీ ఉన్నాడులే ఆయన చూసుకుంటాడని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




## డేవిడ్ వార్నర్..ఈసారి సీక్వెల్‌లో చించేద్దాం!

నితిన్ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా వెంకీ కుడుముల దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ‘రాబిన్‌హుడ్’ సినిమా తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఉగాది, రంజాన్ పండుగలు ఉన్న కారణంగా లాంగ్ వీకెండ్ రాబిన్‌హుడ్ సినిమాకు కలిసి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. సినిమాకు వచ్చిన స్పందన గురించి పక్కన పెడితే ఆస్ట్రేలియన్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ పాత్ర గురించి చర్చ జరుగుతోంది. ఆయన అభిమానులు రాబిన్‌హుడ్‌లో ఆయన పాత్ర గురించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సినిమా ప్రమోషన్ సమయంలో డేవిడ్ వార్నర్ పాత్ర గురించి ప్రముఖంగా మాట్లాడారు. తీరా చూస్తే సినిమాలో వార్నర్ పాత్ర నిండా మూడు నిమిషాలు కూడా లేదు. దాంతో ఆయన అభిమానులు యూనిట్ సభ్యులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. కలర్ఫుల్ గ్లామర్ తో అనసూయ హీటెక్కించే లుక్స్ క్లైమాక్స్‌లో స్టైలిష్ లుక్‌లో, స్టైలిష్‌గా ఎంట్రీ ఇచ్చిన డేవిడ్ వార్నర్ పాత్ర ఇంకాస్త ఎక్కువ ఉంటే సినిమా ఫలితం ఖచ్చితంగా వేరే ఉండేది అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు. సినిమాలో డేవిడ్ వార్నర్ పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని దర్శకుడు వెంకీ కుడుముల పదే పదే చెప్పాడు. ట్రైలర్‌లోనూ వార్నర్ షాట్స్ వేయడంతో అంచనాలు పెరిగాయి. ఆ అంచనాలను అందుకోవడంలో వెంకీ కుడుముల విఫలం అయ్యాడు. ఆయన మాట్లాడిన మాటలు, ప్రమోషన్‌లో చేసిన హడావుడితో కనీసం పది నిమిషాల నుంచి పదిహేను నిమిషాలు వార్నర్ స్క్రీన్‌పై కనిపిస్తాడని అంతా ఊహించారు. కానీ మూడు నిమిషాలు కూడా లేకపోవడంతో అవాక్కవుతున్నారు. రాబిన్‌హుడ్ సినిమా ముగించే సమయంలో సీక్వెల్ గురించి అధికారికంగా ప్రకటన చేశారు. ఈ సినిమాకు సీక్వెల్ ఉందని ప్రకటించడం ద్వారా ఒకింత వార్నర్ పాత్రపై ఆసక్తి పెంచారు. మొదటి పార్ట్‌లో వార్నర్ పాత్రను ఆశించిన స్థాయిలో చూపించలేక పోయిన దర్శకుడు వెంకీ కుడుముల కనీసం రెండో పార్ట్‌లో అయినా వార్నర్ పాత్రను ఎక్కువ సమయం చూపించాలని కోరుకుంటున్నారు. అంతే కాకుండా మొదటి పార్ట్‌లో నితిన్ – వార్నర్‌ల కాంబోలో సన్నివేశాలు లేకపోవడం ఫ్యాన్స్‌కి నిరాశ మిగిల్చింది.

Edited, Printed, Published and Owned by KASHAPAGA SAHITYA, and Printed at THANMAYEE PRINTERS, D.No. 17-2-539,Shop No.7&8,Saidabad,Hyderabad,Telangana and Published at: H.No. 18-7-731, Gowlipura, Chatrinaka, Hyderabad-500053, Telangana.Editor: KASHAPAGA SAHITYA. “RNI No.TELTEL/2015/64243. Cell:7671859219 E-mail Id: iyyalatelangana@gmail.com